# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 186 సోమవారం 27-05-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సర్వం సిద్ధం

- నేడు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్
- వరంగల్- నల్గొండ - ఖమ్మం జిల్లాలో ఏర్పాట్లు
- మొత్తం 4,63,839 మంది ఓటర్లు
- 605 పోలింగ్ సెంటర్లలో ఓటింగ్
- బరిలో 52 మంది అభ్యర్థులు
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య తీవ్ర పోటీ

హైదరాబాద్: వరంగల్ -నల్గొండ - ఖమ్మం - గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్. సోమవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు జరగనుంది. బరిలో మొత్తం 52మంది అభ్యర్థులు ఉన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఈసీ ఏర్పాట్లు పూర్తి చేసింది. మొత్తం 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పరిధిలోని 4,63,839 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

ఇందులో పురుషులు 2,88,189 మంది, మహిళలు 1,75,645 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధికంగా గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,73,406 మంది, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1,23,985 మంది, ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,66,448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఈ బై పోల్ ఫలితాలు జూన్ 5న విడుదల కానున్నాయి.ఎమ్మెల్సీ బై ఎలక్షన్ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో 48 గంటలపాటు వైన్స్ షాప్స్ మూసివేయనున్నారు. పోలింగ్ డే 27వ తేదీన ఆయా జిల్లాల పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటించారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీజేపీ అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా రాకేశ్ రెడ్డి బరిలో ఉన్నారు. పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. ప్రాధాన్యత ఓట్లపై పార్టీలు, అభ్యర్థులు దృష్టి సారించారు. తీన్మార్ మల్లన్న కోసం మంత్రులు కూడా విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్ తరఫున 12 జిల్లాల పరిధిలో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారం నిర్వహించారు.బీజేపీ తరఫున బరిలోకి దిగిన ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రచారం చేపట్టారు. సిట్టింగ్ స్థానం కావడంతో బీఆర్ఎస్కు ప్రెస్టేజీగా మారింది. దీంతో ఆ పార్టీ నేతలు కూడా భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ప్రచారం నిర్వహించారు.

కోచింగ్ సెంటర్ నిర్వాహకుడిగా నిరుద్యోగులకు సుపరిచితుడైన పాలకూరి అశోక్ కుమార్, కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్ కు గురైన బక్క జడ్సన్ కూడా ఎన్నికల బరిలో ఉన్నారు.పోలింగ్ రోజు ఉదయం 6 నుంచి రాత్రి 8గంటల వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. 48 గంటలపాటు వైన్ షాపులు బంద్ చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 52మంది బరిలో ఉన్నారు. జంబో బ్యాలెట్ పేపర్తో పోలింగ్ నిర్వహించనున్నారు ఎన్నికల అధికారులు. మొత్తం 4లక్షల 63వేల 839 మంది ఓటర్లు ఉండగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షా 73వేల 406మంది, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షా 23వేల 985, ఉమ్మడి నల్గొండ జిల్లాలో లక్షా 66వేల 448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు.

605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 34 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. పోలింగ్ డే రోజు ఈ మూడు జిల్లాల్లో ప్రత్యేక సెలవు ప్రకటించారు. అధికారులు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. అయితే సాధారణ ఎన్నికలతో పోల్చితే పట్టభద్రుల పోలింగ్ కాస్త భిన్నంగా ఉంటుంది.. 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచిన నేపథ్యంలో జంబో బ్యాలెట్ ద్వారా పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఓటర్లు అభ్యర్థులకు అంకె ద్వారా వారి ప్రాధాన్యత తెలపాల్సి ఉంటుంది. ఒకటోవ ప్రాధాన్యత, రెండోవ ప్రాధాన్యత ఇలా వారికి నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాల్సి ఉంటుంది.ఓటు వేసే క్రమంలో ఇంటూ గుర్తు, ఇతర సింబల్స్ రాయకూడదు. మొదటి ప్రాధాన్యత అయితే అక్కడ ఒక నిలువు గీత మాత్రమే పెట్టి వారి ప్రాధాన్యత తెలపాలి. పోలింగ్ బూత్లో ఇచ్చిన పెన్ను మాత్రమే వాడాలి. కాదని ఎలాంటి ప్రయోగాలు చేసిన మీ ఓటు బురదలో వేసినట్లే అవుతుందంటున్నారు ఎన్నికల సంఘం అధికారులు. సోమవారం 27వ తేదీ ఉదయం 8గంటల నుండి సా.4 వరకు పోలింగ్ జరుగుతుంది..



48 గంటల పాటు మూడు జిల్లాల పరిధిలో మద్యం దుకాణాలు మూసి వేశారు. పోలింగ్ రోజు ఉ.6 నుండి సా.8 వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.

# బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా మారిన 'రెమాల్'

**- ఉత్తర బంగాళాఖాతంలో - కొనసాగుతున్న రెమాల్ తుపానుకానింగ్ ప్రాంతానికి దక్షిణ ఆగ్నేయ దిశగా 230 కి.మీ దూరంలో కేంద్రీకృతం - ఈ రాత్రికి బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరాన్ని దాటే అవకాశం**




ఉత్తర బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'రెమాల్' తుపాను నేడు తీవ్ర తుపానుగా రూపాంతరం చెంది. ప్రస్తుతం ఇది పశ్చిమ బెంగాల్ లోని కానింగ్ ప్రాంతానికి దక్షిణ ఆగ్నేయంగా 230 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. రెమాల్ తీవ్ర తుపాను ఈ రాత్రికి పశ్చిమ బెంగాల్ లోని సాగర్ ఐలాండ్స్, బంగ్లాదేశ్ లోని ఖేపుపారా మధ్య తీరం దాటనుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తీవ్ర తుపాను ప్రభావం పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీర ప్రాంతాలపై అధికంగా ఉండనుంది. ఈ తుపాను ప్రభావంతో గరిష్ఠంగా 135 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని ఐఎండీ చెబుతోంది. దీని ప్రభావం ఏపీపై లేనప్పటికీ, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేసింది.

# ఈదురుగాలులతో వర్ష బీభత్సం 14 మంది మృతి

**- ఒక్క నాగర్కర్నూల్ జిల్లాలోనే ఏడుగురు**

**- హైదరాబాద్ను వణికించిన ఉరుములు, మెరుపుల**

**- వర్షం కొట్టుకుపోయిన ఇళ్ల పైకప్పులు**

**- నేల కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు**

హైదరాబాద్: గత నాలుగై దు రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కిరి బిక్కిరవుతున్న రాష్ట్ర ప్రజలపై ఆదివారం ఒక్కసారిగా ఈదురు గాలి విరుచుకుపడింది. వాతావరణం చల్లబడిందని ఊపిరి పీల్చుకునేలోగానే నానా బీభత్సం సృష్టించింది. హైదరాబాద్ న గరంలోనూ, శివారు ప్రాంతాలతో సహా రా ష్ట్రంలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపుల తో కూడిన ఈదురు గాలి, గాలి వాన ప్రళ యం సృష్టించినంత పని చేసింది. దీంతో కేవలం రెండు మూడు గంటల్లో సుడిగాలి ప్రభావానికి చెట్లు నేలకొరిగాయి, విద్యుత్ సరఫరా ఎక్కడిక్కడే నిలిచిపోయింది. గాలికి రేకులు, గుడిసెల పైకప్పులు కొట్టుకుపోయాయి.పిడుగు పడి 10 ఏళ్ల బాలుడితో సహా పలు సంఘటనల్లో 14 మంది మృత్యువాత పడ్డారు. ముఖ్యంగా నాగర్



కర్నూల్ జిల్లాలో గాలివాన సృష్టించిన బీభత్సానికి వేరువేరు ఘటనల్లో మొత్తం ఏడుగురు మృతి చెందగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఇంద్రకల్ శివారులో నిర్మాణంలో ఉన్న డెయిరీ షెడ్డు భారీ ఈదురుగాలులకు రేకులు ఎగిరిపడి గోడ కూలడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా

మిగతా 2లో

# మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు దేశం నిర్ణయించింది: ప్రధాని మోదీ

- సదుద్దేశాలు, విధానాల కారణంగా మూడోసారి 'మోదీ సర్కార్' రాబోతుందన్న ప్రధాని
- ఇండియా కూటమి కుల, మతపరమైనదని వ్యాఖ్యానించిన మోదీ
- ఉత్తరప్రదేశ్లో 7వ దశ ఎన్నికల ప్రచారంలో విపక్షాలపై ప్రధానమంత్రి విమర్శలు



ఢిల్లీ: జూన్ 4న మరోసారి మోదీ సర్కారు కొలువుదీరడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఇప్పటికే ముగిసిన ఆరు దశల ఎన్నికల పోలింగ్లో దేశం ఈ మేరకు నిర్ణయించిందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ-ఎన్డీయే కూటమి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. సదుద్దేశాలు, విధానాల కారణంగా బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వాన్ని మూడోసారి ఏర్పాటు చేయాలని దేశం నిర్ణయించుకుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఉత్తరప్రదేశ్లోని మిర్జాపూర్ లోక్సభ నియోజకవర్గంలో బీజేపీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఇండియా కూటమి మతపరమైనదిగా, కులపరమైనదిగా దేశం అర్థం చేసుకుందని ప్రధాని మోదీ ఆరోపించారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేందుకుగానూ రాజ్యాంగాన్ని మార్చాలని వారు నిర్ణయించుకున్నారని మోదీ ఆరోపించారు. విపక్షాల కూటమి అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానమంత్రులు ఉంటారని, అలాంటి ప్రధానులు దేశాన్ని బలోపేతం చేయగలరా అని ప్రధాని ప్రశ్నించారు. సమాజ్వాదీ, కాంగ్రెస్ పార్టీల నేతలు ఓటు బ్యాంకుకే పరిమితమయ్యారని, అయితే మోదీ మాత్రం దేశంలోని పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు

మిగతా 2లో

# ఆ విమర్శల్లో నయాపైసా నిజం లేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి

**- విపక్షాల విమర్శలకు ఉత్తమ్ కుమార్ కౌంటర్**

**- మహేశ్వర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు కట్టిపెట్టాలని హితవు**

**ఢిల్లీకి డబ్బులు పంపించే సంస్కృతి బీజేపీదేనని విమర్శలు**

హైదరాబాద్: తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విపక్షాలపై ధ్వజమెత్తారు. హైదరాబాదు గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు చేస్తున్న విమర్శల్లో నయాపైసా నిజం లేదని అన్నారు. అవాస్తవాలను ప్రచారం చేస్తూ, అవే నిజమని నమ్మించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని, బాధ్యత లేకుండా ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పౌరసరఫరాల విభాగం రూ.58 వేల కోట్లు అప్పులు చేసిందని, అందులో రూ.11 వేల కోట్ల మేర నష్టాలేనని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలోనూ గత పాలకులు రూ.20 కోట్ల విలువైన ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్దే వదిలేశారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. తాము ఈసారి ముందుగానే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామని, రైతులకు చెల్లింపులు కూడా వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు జరిగింది రూ.200




కోట్లేనని, అలాంటిది రూ.2,000 కోట్ల అవినీతి జరిగిందని ఎలా అంటారని ఉత్తమ్ మండిపడ్డారు. నేను ఉత్తమ్ కుమార్ రెడ్డిని... నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని ఆగ్రహం వెలిబుచ్చారు. రాష్ట్రంలో తాను యూ ట్యాక్స్ వసూలు చేస్తున్నానంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి అంటున్నారని ఉత్తమ్ కుమార్ మండిపడ్డారు. వినతిపత్రాలు ఇవ్వాలంటూ సీఎం అపాయింట్ మెంట్ తీసుకుని, తీరా సీఎం చాంబర్లోకి వెళ్లాక ల్యాండ్ సెటిల్మెంట్ గురించి మాట్లాడింది ఎవరని ఎద్దేవా చేశారు. తాను వెయ్యి కోట్లు తీసుకున్నట్లు ఆరోపిస్తున్నారని, బీజేపీ శాసనసభాపక్ష పదవి కోసం ఆయనే ఢిల్లీకి డబ్బులు పంపారేమో అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీకి డబ్బులు పంపే సంస్కృతి బీజేపీకే ఉందని, ఇకనైనా మహేశ్వర్ రెడ్డి నీచపు మాటలు మానుకోవాలని హితవు పలికారు.

# కీరవాణి స్టూడియోకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి...

**- తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ సంగీతం అందించాలని కీరవాణిని కోరిన సీఎం రేవంత్ రెడ్డి**

**- మన రాష్ట్ర గీతానికి పొరుగు రాష్టం వారు సంగీతం అందించడమేంటన్న టీసీఎంఏ**

**- అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ నేడు కీరవాణితో రేవంత్ రెడ్డి సమాలోచనలు**

**- జూన్ 2న సోనియా చేతుల మీదుగా గీతం ఆవిష్కరణ!**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'కు సంగీతం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రముఖ సినీ సంగీత దర్శకుడు కీరవాణిని కోరడం... మన తెలంగాణ గీతానికి పొరుగు రాష్ట్రం వారు సంగీతం అందించడమేంటని తెలంగాణ సినీ మ్యూజీషియన్స్ సంఘం (టీసీఎంఏ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడం తెలిసిందే. ఆ మేరకు టీసీఎంఏ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసింది.అయితే, ఈ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ రాయదుర్గంలోని కీరవాణి స్టూడియోకి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర గేయం రికార్డింగ్ పూర్తయిన నేపథ్యంలో... మరోసారి మార్పులు, చేర్పులపై



కీరవాణితో సీఎం రేవంత్ రెడ్డి సమాలోచనలు చేశారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో, ఈ గీతాన్ని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చేతుల మీదుగా విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే వీలైనంత త్వరగా పాటకు ఫైనల్ మిక్సింగ్ చేయాలని కీరవాణి భావిస్తున్నారు. ఈ పాటను ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ 2003లోనే రాసిన సంగతి తెలిసిందే

# 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల కుంభకోణం. కేటీఆర్



హైదరాబాద్:ఇలా అధికారంలోకి వచ్చిందో లేదో అలా అవినీతికి తెరలేపిందని, 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సన్నబియ్యం కొనుగోళ్లలో ధాన్యం అమ్మకం, సన్నబియ్యం కొనుగోళ్లలో ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ద్వారా రూ.1,100 కోట్ల కుంభకోణానికి పాల్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడుతూ.. 15 రోజుల కిందట ఈ కుంభకోణాన్ని బీఆర్ఎస్ పార్టీ బయటపెట్టిందని, అయినా ఇప్పటిదాకా కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ స్పందించలేదని మండిపడ్డారు. తాము లేవనెత్తిన ఏ ప్రశ్నకూ సమాధానం చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఈదురుగాలులతో వర్ష బీభత్సం 14 మంది మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తాడూరు మండల కేంద్రానికి చెందిన షెడ్డు యజమాని రైతు బెల్లే మల్లేష్ (38), ఆయన కుమార్తె బెల్లె అనూష (10), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన కూలీలు సల్వాజీ రాములు (35) అతని భార్య సల్వాజి చెన్నమ్మ (34) అక్కడికక్కడే మృతి చెందగా బిల్లె రాజు (14) బెల్లే మల్లేష్ భార్య పార్వతమ్మ ,మేస్త్రీలు చిన్న నాగులు, కురుమయ్య అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో చిన్న నాగులు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తరలించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని నాగర్ కర్నూల్ జనరల్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన దండు లక్ష్మణ్ (12) అనే బాలుడు పిడుగు పడి మృతి చెందాడు. అదేవిధంగా నాగర్ కర్నూల్ శివారులోని మంతటి గడ్డ వద్ద ప్రధాన రహదారి పై శ్రీశైలం నుంచి వికారాబాద్ కు వెళ్తున్న తూఫాన్ వాహనంపై గాలివాన వస్తున్న క్రమంలో రేకులపై ఉన్న ఇటుకలు వాహనంపై పడి తీవ్రంగా గాయపడిన వికారాబాద్ జిల్లాకు చెందిన వేణు (38) అనే తుఫాన్ డ్రైవర్ తీవ్రంగా గాయపడి జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మర్గ%శీ% మధ్యలో మృతి చెందాడు. తెల్కపల్లి మండల కేంద్రానికి చెందిన వెంకటయ్య అతని కుమారుడు లక్ష్మణ్ (13) గ్రామ సమీపాన ఉన్న పొలాల్లోకి మేకలను మేపడానికి వెళ్లారు.

సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు రావడంతో తన కుమారుడిపై ఎక్కడ పిడుగులు పడతాయోనని దగ్గరలో ఉన్న చెట్టుకిందకు వెళ్లు అని తండ్రి చెప్పడంతో లక్ష్మణ్ ఒక చెట్టు కిందకు వెళ్లాడు. దీంతో ఆ బాలుడు వెళ్లి చెట్టుకింద ఉండగా పిడుగు పడడంతో బాలుడు వద్ద ఉన్న సెల్‌ఫోన్ పేలిపోవడంతో అక్కడిక్కడే ప్రాణం పోయింది. కాగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ద్విచక్రవాహనంపై వెళుతున్న ఇద్దరిపై భారీ వృక్షం కూలి ఒకరు సంఘటన ప్రదేశంలో మృతి చెందగా మరొకరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ చనిపోయారు. యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రానికి చెందిన నాగిరెడ్డి రాంరెడ్డి (60), సమీపంలోని ధర్మారెడ్డి గూడెంకు చెందిన ధనుంజయ్ (44) ద్విచక్ర వాహనంపై అల్వాల్‌లో తమ బంధువులకు మామిడి పండ్లు ఇచ్చేందుకు బయలుదేరారు.భారీ వర్షానికి కీసర నుంచి శామీర్‌పేట రహదారిలో తిమ్మాయిపల్లి గ్రామం వద్ద చెట్టు విరిగి పడింది. ఈ ప్రమాదంలో రాంరెడ్డి అక్కడి కక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాల పాలైన ధనుంజయ్‌ను చికిత్స నిమిత్తం ఇసీఐఎల్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతి చెందాడు. ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో పౌల్ట్రీఫామ్ గోడ కూలిన ఘటనలో ఇద్దరు మృతి చెందారు. హైదరాబాద్ లోని చాంద్రాయణ గుట్టకు చెందిన భాగమ్మ, తూప్రాన్ మండలం ఘనపూర్‌కి చెందిన గంగా గౌరి శంకర్‌లు కుటుంబంతో కలిసి మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామంలోని తమ బంధువు బలిజ శ్రీనివాస్ ఇంటికి చుట్టంగా వచ్చారు. శ్రీనివాస్‌కి చెందిన వ్యవసాయ పొలానికి వెళ్లి వారు తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో వర్షంలో తడవకుండా ఉండేందుకుగాను దగ్గరలో ఉన్న పౌల్ట్రీఫామ్ గోడ వద్దకు వెళ్లి నిలబడ్డారు. ఈదురు గాలుల తీవ్రతకు పౌల్ట్రీఫామ్ గోడ కూలి బాధితులపై పడింది. గంగాగౌరి శంకర్, భాగ్యమ్మలు అక్కడిక్కడే మృతి చెందారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి పడి బెంగాల్‌కు చెందిన మమ్జుల్ షేక్ (33) అనే మేస్త్రీ అక్కడికక్కడే మృతి చెందాడు.

**ఈదురు గాలి ధాటికి వణికిన భాగ్యనగరం**

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఇవాళ మధ్యాహ్నం ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. హయత్‌నగర్ ప్రాంతంలో రేకులు, గుడిసెలు సైతం ఎగిరిపోయాయి. ఉప్పల్, దిల్ సుఖ్ నగర్, వనస్థలిపురం, సరూర్ నగర్, ఎల్బీ నగర్, నాచారం, హబ్సీగూడ, తుర్కయాంజాల్, నల్లకుంట, కాచిగూడ, మల్కాజ్ గిరి, హయత్ నగర్, పెద్ద అంబర్ పేట్ ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం కావడంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఉప్పల్, నాగోల్, మన్సూరాబాద్, మల్కాజిగిరి, తుర్కయంజాల్ తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీ ఈదురుగాలులతో విద్యుత్ సరఫరానిలిచిపోయింది.

హయత్‌నగర్ ప్రాంతంలో ఈదురుగాలుల ధాటికి రేకులు, గుడిసెలు ఎగిరిపోయాయి. తూర్పు హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్, వనస్థలిపురం, ఉప్పల్, నాగోల్, సరూర్‌నగర్‌లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. నాగారం, కీసర, ఈసిఐఎల్, మౌలాలీ, దమ్మాయిగూడలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. పలుచోట్ల పిడుగులు పడ్డాయి.

**హఫీజ్ పేట్‌లో తీవ్ర విషాదం**

ఓల్డ్ హఫీజ్ పేట్ సాయినగర్‌లో గాలి వాన బీభత్సానికి ఒక ఇంటి బాల్కని కూలి పక్కన ఉన్న రేకుల ఇంటిపై పడింది దీంతో ఇంట్లో నిద్రిస్తున్న చిన్నారి సమద్ (3) మీద గోడ శిథిలాలు పడి బాలుడికి తీవ్రంగా గాయపడ్డాడు అదే దారిలో నడుచుకుంటూ వెళ్తున్న రషీద్ (45 )పై ఇటుకలు పడి గాయాలయ్యాయి. ఘటనా స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు గాయాలైన బాలుడు, రషీద్ ఇద్దరిని చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బాలుడుతో పాటు రషీద్ కూడా మృతి చెందాడు.

**చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగి రోడ్లు అస్తవ్యస్తం**

నల్గొండలో భారీగా వీచిన ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లో చెట్లు కూలాయి. ఈదురుగాలుల దాటికి పానగల్ పై ఓవర్ సమీపంలోని ఓ కన్వెన్షన్ హాల్ అద్దాలు ధ్వంసం అయ్యింది. అటు కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో ఈదురు గాలులు భీభత్సం సృష్టించాయి. బోర్లం, తాడ్కోల్, బుడిమి, కొత్తబాది తదితర గ్రామాల్లో వీచిన ఈదురు గాలులకు తీవ్ర నష్టం వాటిల్లింది. బోర్లం గ్రామంలో విద్యుత్తు స్తంభాలు విరిగి నేలపై పడ్డాయి. నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో ఆదివారం వారపు సంత సందర్భంగా రైతులు వ్యాపారస్తులు మార్కెట్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న పలు దుకాణాలపై ఉన్న టార్పాలిన్ లు గాలి బీభత్సానికి చెల్లాచెదురుగా ఎగిరిపోయాయి. బొంరాస్ పేట్, దుద్యాల మండలాలల్లో బలమైన ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్థంభాలు నేలకొరిగాయి

**ఈదురుగాలులు.. ఉరుములు, మెరుపులు..**

రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లోని పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ లోనూ పలుచోట్ల ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. కీసర, ఘట్‌కేసర్ ప్రాంతాల పరిధిలో భారీ గాలుల నడుమ ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అటు సిటీ శివారు ప్రాంతమైన అబ్దుల్లాపూర్‌మెట్‌లోనూ ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి.పౌరసరఫరాలశాఖలో భారీ కుంభకోణం జరుగుతోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఆరోపించారు. ధాన్యం టెండర్లలో కాంగ్రెస్ సర్కా ర్ కుంభకోణానికి తెరలేపిందని, సన్నబియ్యం టెండర్లలో మొత్తం రూ.1,100 కోట్ల కుంభకోణం జరుగుతోందన్నారు. గ్లోబల్ టెండర్ల పేరుతో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని, 700 నుంచి 750 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ధాన్యం విక్రయం కోసం జనవరి 25న కమిటీ వేసి, టెండర్లు పిలిచి మొత్తం ప్రక్రియను ఒకేరోజులో పూర్తి చేయడంలో ఆంత ర్యం ఏమిటని ప్రశ్నించారు.

35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పేరుతో రూ.700 నుంచి రూ.750 కోట్లు, మధ్యాహ్న భోజన పథకం కింద 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరిట మరో రూ.300 కోట్లు.. మొత్తంగా రూ.1100 కోట్ల కుంభకోణం చేశారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం బిఆర్‌ఎస్ నేతలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, రవీందర్ సింగ్, పొన్నాల లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి కెటిఆర్ మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, రూ.1100 కోట్ల కుంభకోణం వివరాలను వెల్లడించారు. ఈ కుంభకోణం రెండు భాగాలుగా జరిగిందని వివరించారు. ముందుగా బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సేకరించి మిల్లర్ల దగ్గర ఉంచిన 35 లక్షల మెట్రిక్ ధాన్యాన్ని విక్రయించేందుకు మూడు నెలల కింద రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ గ్లోబల్ టెండర్ల కహానీకి తెరలేపిందని చెప్పారు.అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకముందే ఈ దోపిడీకి తెరలేపారని అన్నారు. క్వింటాలుకు రూ.2100 కు కొనుగోలు చేయానికి రైస్ మిల్లర్లు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ దాన్ని రిజెక్ట్ చేసి.. గ్లోబల్ టెండర్లు పిలిచారని తెలిపారు. ప్రత్యేక నిబంధలు పెట్టి కేవలం నాలుగు కంపెనీలకే టెండర్లు వచ్చేటట్టు చేశారని పేర్కొన్నారు.

కేంద్రీయ బండార్, ఎల్‌జి ఇండస్ట్రీస్, హిందూస్తాన్ కంపెనీ, నాక్‌హాఫ్ అనే నాలుగు సంస్థలు ఈ టెండర్లను దక్కించుకున్నాయని అన్నారు.నాలుగు సంస్థలు దాదాపు ఒకే ధరకు టెండర్ వేశాయంటే%జె% ఇది రింగు కాక మరేమిటని రేవంత్ సర్కార్‌ను కెటిఆర్ ప్రశ్నించారు. గ్లోబల్ టెండర్లు పిలిచి మొత్తం 4 సంస్థలకే కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. కేంద్రీయ భండార్ సంస్థను తమ ప్రభుత్వం బ్లాక్ చేసిందని తెలిపారు. ఇప్పుడు నిబంధనలు మార్చేసి మళ్లీ కేంద్రీయ భండార్ సంస్థకే టెండర్ కట్టబెట్టిందని ధ్వజమెత్తారు.

35 లక్షల టన్నుల ధాన్యం విక్రయాన్ని క్వింటాల్‌కు రూ.2007కే ఒప్పందం చేసుకున్నారని వివరించారు.

.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం సేకరణ వ్యవహారంలో రూ. 300 కోట్ల స్కామ్ చేశారని కెటిఆర్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ పెద్దలు కాంట్రాక్టు సంస్థలతో కుమ్మక్కై 1100 కోట్ల రూపాయల కుంభకోణం చేశారన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రేవంత్ రెడ్డి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని ఆరోపించారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఆదేశాలు అనుమతి లేకుండా ఏమీ జరగదనే విషయం అందరికీ తెలుసునని పేర్కొన్నారు.

# మూడోసారి ఎన్‌డీప ప్రభుత్వ ఏర్పాటుకు దేశం నిర్ణయించింది: ప్రధాని మోదీ

అంకితం అయ్యారని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి)ని తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. ఎస్‌పి మీర్జాపూర్‌ను అపఖ్యాతి పాల్జేసిందని, ఉత్తర ప్రదేశ్‌ను, పూర్వాంచల్‌ను మాఫియాకు 'సురక్షిత రహస్య స్థావరం'గా మార్చిందని ప్రధాని మోడీ ఆరోపించారు. ప్రతిపక్ష ఇండియా కూటమిని మతతత్వం, కులతత్వంతో కూడుకున్నదని ఆయన అభివర్ణించారు. ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చాలని వారు నిర్ణయించారని ఆయన ఆరోపించారు. ఎస్‌పిపై ప్రధాని మోడీ మరింతగా విరుచుకుపడుతూ, ఆ పార్టీతో సంబంధం ఉన్నవారికి శాంతి భద్రతలు అయిష్టమని విమర్శించారు. మీర్జాపూర్ లోక్‌సభ సీటులో ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షం అప్నా దళ్ అభ్యర్థి అనుప్రియా పటేల్, రాబర్ట్‌గంజ్ లోక్‌సభ సీటు అభ్యర్థి రింకీ కోల్‌కు మద్దతుగా మీర్జాపూర్‌లో ఒక ఎన్నికల సభలో మోడీ ప్రసంగిస్తూ, 'ఎస్‌పితో సంబంధం ఉన్నవారు శాంతి భద్రతల పరిస్థితిని శత్రుత్వ భావంతో చూస్తుంటారు.నిర్బంధిత ఉగ్రవాదులను ఎస్‌పి నాయకులు విడుదల చేయిస్తుండేవారు. ఉగ్రవాదిని పట్టుకున్నందుకు పోలీస్ అధికారులను ఎస్‌పి ప్రభుత్వం సస్పెండ్ చేస్తుండేది' అని ఆరోపించారు. ఎస్‌పి మీర్జాపూర్‌ను అపఖ్యాతి పాల్జేసిందని, 'మొత్తం యుపిని, పూర్వాంచల్‌ను మాఫియాకు సురక్షిత రహస్య స్థావరంగా మార్చివేసిందని మోడీ ఆరోపిస్తూ, ఎస్‌పి ప్రభుత్వ హయాంలో జనం భయంతో వణికిపోతుండేవారని, కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో మాఫియా భయంతో వణికిపోతోందని చెప్పారు. 'ఎస్‌పి ప్రభుత్వ హయాంలో ప్రాణం గాని, స్థలం గాని ఎప్పుడు పరుల హస్తగతం అవుతుందో ఎవరికీ తెలియదు. ఎస్‌పి ప్రభుత్వ హయాంలో మాఫియాను వోటు బ్యాంకుగా చూశారు. కానీ ఇప్పుడు యోగి ఆదిత్యనాథ్, ఆయన ప్రభుత్వం ఇక్కడ నా ప్రక్షాళన కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతోంది' అని మోడీ చెప్పారు. ఎస్‌పి, కాంగ్రెస్ వోటు బ్యాంకుకు అంకితం కాగా, మోడీ వెనుకబడిన తరగతులు, నిరుపేదలకు అంకితం అయినట్లు ఆయన ఉద్ఘాటించారు. 'దేశ ప్రజలు ఇండియా కూటమివారిని అర్థం చేసుకున్నారు. వారు పక్కా మతతత్వ, కులతత్వ, ఆనువంశిక వాదులు. వీరి ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడినా వీరు ఆ ప్రాతిపదికపైనే నిర్ణయాలు తీసుకుంటుంటారు' అని ఆయన అన్నారు. ఎస్‌పి 2012 యుపి అసెంబ్లీ ఎన్నికలకు మేనిఫెస్టోలో 'ముస్లింలకు రిజర్వేషన్ కల్పనకు, రాజ్యాంగం మార్పునకు' వాగ్దానం చేసిందని ఆయన ఆరోపించారు.'తుదకు 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఎస్‌పి తమ మేనిఫెస్టోలో ముస్లింలకు రిజర్వేషన్లు ప్రకటించింది. చివరకు పోలీస్ శాఖ, పిఎసి (ప్రొవిన్షియల్ ఆర్మ్‌డ్ కాన్‌స్టబ్యులరీ)లో కూడా ముస్లింలకు 15 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎస్‌పి ప్రకటించింది' అని మోడీ తెలిపారు. 'ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లను హస్తగతం చేసుకుని వాటిని ముస్లింకు ఇవ్వాలని ఇండియా కూటమి నిర్ణయించింది. అందుకు వారు అంతిమ మార్గం కనిపెట్టారు. అదే రాజ్యాంగాన్ని మార్చడం. అందుకే వారు రాజ్యాంగాన్ని మార్చాలని కోరుకుంటున్నారు' అని ప్రధాని మోడీ ఆరోపించారు. సమాజ్‌వాది పార్టీ యాదవ్ సమాజం ప్రతిభను కూడా అలక్ష్యం చేసిందని, ములాయం సింగ్ యాదవ్ కుటుంబ సభ్యులకు మాత్రమే టిక్కెట్లు ఇచ్చిందని ఆయన ఆరోపించారు. ఒక మంచి ఇంటిని నిర్మించేందుకు వేర్వేరు మేస్త్రీలను ఎవరూ నియోగించరని, కాని కాంగ్రెస్, ఎస్‌పి కూటమి ఐదు సంవత్సరాల్లో ప్రతి ఏడాదికి ఒకరు వంతున ఐదుగురు ప్రధానులు ఉంటారని చెబుతోందని ఆయన పేర్కొన్నారు.'ఐదు సంవత్సరాల్లో ఐదుగురు ప్రధానులను ఎవరైనా ఉంచుతారా చెప్పండి. తన పదవి రక్షణ గురించి ప్రధాని ఆందోళన చెందుతున్నప్పుడు ఆయన దేశాన్ని పటిష్ఠంగా ఉంచగలరా?' అని ఆయన అడిగారు.

'అందువల్ల సుదృఢ దేశానికి ప్రధాని కూడా బలంగానే ఉండాలని దేశం నిశ్చయించింది. అందుకే ఎన్‌డిఎ అటువంటి భారీ తీర్పు పొందుతోంది. ఎస్‌పికి వేయడం ద్వారా తమ వోటు వ్యర్థం చేసుకోవాలని ఎవ్వరూ కోరుకోరు' అని ఆయన చెప్పారు. భోజ్‌పురిలో 'జై భారత్ మాతా కీ జై, మాతా వింధ్యవాసిని' అని నినదిస్తూ తన ప్రసంగం ప్రారంభించిన ప్రధాని మోడీ 'ప్రజల వోట్ల ద్వారానే '500 ఏళ్ల తరువాత రామ మందిరం నిర్మాణం సాధ్యమైంది' అని తెలిపారు.

అత్యంత బలమైన బిజెపి, ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పాటును దేశం సాధ్యం చేసిందని ప్రధాని ఉద్ఘాటించారు. యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా సభలో ప్రసంగించారు. మీర్జాపూర్, రాబర్ట్‌గంజ్‌లో ఏడవ దశలో జూన్ 1న పోలింగ్ జరగనున్నది. వోట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.

# జమ్మూకశ్మీర్ విషయంలో చేయబోయేది అదే..: అమిత్ షా

- ప్రస్తుతం జమ్మూకశ్మీర్ లో లోక్ సభ ఎన్నికలు పూర్తి
- త్వరలోనే రాష్ట్ర హెూదా కల్పిస్తామన్న కేంద్ర హెూం మంత్రి
- సెప్టెంబర్ 30 నాటికి జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడి



ఆర్టికల్ 370 రద్దు నాటి నుంచి రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్మూకశ్మీర్ ప్రాంతానికి త్వరలోనే రాష్ట్ర హెూదా కల్పిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించారు. లోక్ సభ ఎన్నికల ఆరో విడతలో భాగంగా జమ్మూకశ్మీర్ లోని ఎంపీ స్థానాలకు ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం కశ్మీర్ విషయంలో అనుసరించిన విధానం సరైనదేనని ఇది నిరూపిస్తోందని చెప్పారు. ఇది ఎన్డీయే ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయమని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..లోక్ సభ ఎన్నికల ఆరో విడత పోలింగ్ పూర్తయిన నేపథ్యంలో అమిత్ షా తాజాగా ప్రముఖ వార్తాసంస్థ పీటీఐకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్ కు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. జమ్మూ కశ్మీర్ లో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరగడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇది అతిపెద్ద విజయంలోక్ సభ ఎన్నికల్లో కశ్మీర్ లోని వేర్పాటు వాదులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని ఓటు వేశారని.. అత్యధిక పోలింగ్ శాతం నమోదైందని అమిత్ షా చెప్పారు. ఇది చాలు ముఖ్యమైన పరిణామమని అభివర్ణించారు. జమ్మూ కశ్మీర్ ప్రాంతంలో ప్రశాంతంగా, అత్యధిక స్థాయిలో పోలింగ్ జరగడమనేది మోదీ ప్రభుత్వం సాధించిన పెద్ద విజయమన్నారు. తమ ప్రణాళిక ప్రకారం.. జమ్మూకశ్మీర్ లో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ ఏడాది సెప్టెంబరు 30 నాటికి జమ్మూ కశ్మీర్ కు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఇటీవలి లోక్ సభ ఎన్నికల్లో జమ్మూ కశ్మీర్ లో బీజేపీ అభ్యర్థిని బరిలోకి దింపకపోవడానికి పలు కారణాలు ఉన్నాయని చెప్పారు. తమ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని.. భవిష్యత్తులో తమ అభ్యర్థులను పోటీకి పెడతామని తెలిపారు. ప్రస్తుతం సాగుతున్న లోక్‌సభ ఎన్నికలు జవాన్లతో దీపావళి జరుపుకుంటుండే ప్రధాని నరేంద్ర మోడీకి,'వాతావరణం ప్రతికూలించినప్పుడల్లా సెలవులు విదేశాలకు పరుగెత్తుతుండే' కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి మధ్య పోటీ అని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం స్పష్టం చేశారు. బీహార్‌లోని కరకాత్, ససారమ్ లోక్‌సభ నియోజకవర్గాల్లో వరుస ఎన్నికల ర్యాలీల్లో అమిత్ షా ప్రసంగిస్తూ, ఇండియా కూటమిని 'కుంభకోణాల నిందితులతో కూడినదిగా' అభివర్ణించారు. '(గుజరాత్) సిఎంగా, ప్రధానిగా 23 ఏళ్ల కాలంలో నిష్కళంక రికార్డు ఉన్న' మోడీని 'రూ. 12 లక్షల కోట్లు విలువ చేసే ఆర్థిక కుంభకోణాల నిందితులతో'కూడిన ఇండియా కూటమి ఢీకొంటున్నదని ఆయన అన్నారు.'వెండి చెంచాతో పుట్టిన' రాహుల్ గాంధీ వలె కాకుండా మోడీ అగ్ర స్థానానికి చేరుకోవడానికి బాగా శ్రమించారని, అత్యంత వెనుకబడిన తరగతి కుటుంబం నుంచి వచ్చి, జీవనోపాధికి ఒక దశలో టీ అమ్మిన మనిషి మోడీ అని అమిత్ షా పేర్కొన్నారు. ఇండియా కూటమికి సంఘటిత నాయకత్వం లేదని, 'ఆ కూటమిలోని ప్రముఖ నేతలు ఒక్కొక్కరికి ఒక ఏడాది ప్రధాని పదవి కోసం చూస్తున్నారు. అటువంటి ఏర్పాటు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేయగల పటిష్ఠ ప్రభుత్వాన్ని ఎన్నటికీ సమకూర్చజాలదు' అని బిజెపి మాజీ అధ్యక్షుడు అన్నారు.

## మోడీ ముజ్రా డాన్స్ వ్యాఖ్యలపై ఖర్గే ఆగ్రహం

**సాసారామ్ :** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విపక్ష నేతలను ఉద్దేశించి చేసిన 'ముజ్రా ' డాన్స్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీహార్ ప్రజలను మోడీ అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత, మహాఘట్ బంధన్ అభ్యర్థి మనోజ్‌కుమార్ తరఫున బీహార్ లోని సాసారామ్ లోక్‌సభ నియోజక వర్గంలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఖర్గే మాట్లాడుతూ , ముజ్రా డాన్స్ ఇక్కడే జరిగినట్టు ప్రధాని మాట్లాడడం బీహార్ ప్రజలను మోడీ అవమానించడమేనని వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు బీహార్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ ముజ్రా వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తనను తాను ఒక మాస్టర్ (తీస్మార్‌ఖాన్ ) అనుకుంటున్నారని, చాలా తప్పుడు అభిప్రాయంలో ఆయన ఉన్నారని, ప్రజలే మాస్టర్లని, ఆయన ఒక నియంత అని ఖర్గే విమర్శలు గుప్పించారు. మోడీ మూడోసారి ప్రధాన మంత్రి అయితే ప్రజల గొంతు అణచి వేస్తారని హెచ్చరించారు. ఈ ఎన్నికలు ప్రజలకు , మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని, రాహుల్‌కు మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలు ఎంతమాత్రం కావని, ఖర్గే తెలిపారు. ప్రధాని సంపన్నులను అక్కున చేర్చుకుంటారే కానీ పేద ప్రజలను కాదని అన్నారు. బీహార్ లోని సాసారామ్ , నలందా, పాట్నా, సాహిబ్, పాటలీపుత్ర , ఆగ్రా, బక్సర్, కరకాట్, జెహ్నాబాద్ లోక్‌సభ నియోజక వర్గాల్లో జూన్ 1న ఏడవ విడత ఎన్నికల్లో భాగంగా పోలింగ్ జరగనుంది.

## బిజెపి హయాంలో ప్రజల జీవితాల్లో పురోగతి లేదు

- దేశ ఆర్థిక వ్యవస్థ శీఘ్రంగా వృద్ధి చెందుతోందని అంటారు
- ప్రజల జీవితాల్లో మార్పే లేదు - మోడీవి 'అబద్ధాలు, బూటకపు వాగ్దానాలు - ప్రియాంక గాంధీ ఆరోపణ

**ఫతేగఢ్ సాహిబ్/ పాటియాలా :** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆదివారం బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థ శీఘ్ర గతిని వృద్ధి చెందుతుంటే ప్రజల జీవితాల్లో పురోగతి ఎందుకు లేదని ఆమె నిలదీశారు. ఫతేగఢ్ సాహిబ్ కాంగ్రెస్ అభ్యర్థి అమర్ సింగ్‌కు అనుకూలంగా ప్రియాంక పంజాబ్‌లో తన తొలి ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీ 'అధికారం కైవసం చేసుకోవడానికి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారు, బూటకపు వాగ్దానాలు చేస్తున్నారు' అని ఆరోపించారు. మోడీ ప్రభుత్వంపై ప్రియాంక విరుచుకుపడుతూ, దేశంలో 70 కోట్ల మంది యువజనులు నిరుద్యోగులుగా ఉన్నారని, నిరుద్యోగిత 45 ఏళ్లలో అత్యధికమని అన్నారు.

మోడీ హయాంలో ప్రభుత్వ రంగంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆమె ఆరోపించారు. 'ఆర్థిక వ్యవస్థ శీఘ్ర గతిని వృద్ధి చెందుతోందని ఆయన (మోడీ) వేదికలపై ప్రగల్భాలు పలుకుతుంటారు. ఆర్థిక వ్యవస్థ అంత వేగంగా వృద్ధి చెందుతున్నట్లయితే, దేశంలో పురోభివృద్ధి ఉన్నట్లయితే, మీ (ప్రజల) జీవితాల్లో పురోగతి ఎందుకు లేదని అడగాలని అనుకుంటున్నాను. మీ పిల్లలు ఎందుకు ఉపాధి పొందడం లేదు?' అని ఆమె అన్నారు. 'మరి ద్రవ్యోల్బణం మరీ ఎక్కువగా పెరిగింది ఎందుకు? దేశంశీఘ్రంగా పురోగమిస్తుంటే ఉక్కు ఫ్యాక్టరీలు ఎందుకు మూత పడుతున్నాయి? జీఎస్‌టి విధింపు ద్వారా పరిశ్రమన ఎందుకు దుర్బలం చేస్తున్నారు?మధ్య తరగతి కోసం, మీ వెసులుబాటు కోసం ఒక్క పథకం కూడా లేదు. పురోగతి టివిలో మాత్రమే కనిపిస్తోంది.

## రజక విద్యార్థులకు ప్రతిభా అవార్డు పురస్కారం





**తొలి అక్షరం/నర్సింహులపేట,మే26:** హనుమకొండలోని కనిష్క డాబా లో 20 24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతిలో 9 ఆపై గ్రేడు సాధించిన రజక విద్యార్థులకు రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాన్ని విద్యార్థులకు అందజేయడం జరిగింది సర్టిఫికెట్ శాలువా పారితోషకం మెమొంటోలతో విద్యార్థులను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మునుకుంట్ల పెద్ద రాములు మాట్లాడుతూ రజక కులంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయి గ్రేడ్ సాధించటం అభినందనీయమని రాబోయే రోజుల్లో మరింత శ్రద్ధ వహించి ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని కోరారు ఈ అవార్డు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎన్డిపిసియల్ పి ప్రభాకర్ గారు మాట్లాడుతూ క్రమశిక్షణ విధేయత మంచి ప్రవర్తన అలవర్చుకుంటే సమాజంలో గౌరవం పెరుగుతుందన్నారు ప్రధాన కార్యదర్శి %ం% దశరథు మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి ఈ ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నామన్నారు సొసైటీ ఆర్థిక కార్యదర్శి ఎస్ సోమయ్య మాట్లాడుతూ సొసైటీ సభ్యులు సొంతంగా డబ్బులు కేటాయించి ఈ ప్రతిభ పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు ఉత్తమ పౌరులుగా ఈ జాతి బిడ్డలు ఎదగాలని అభిలాషిస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

### -తహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో శ్రీను



తొలి అక్షరం/నర్సింహులపేట,మే26:పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఆదివారం మండలంలోని స్థానిక జెడ్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ చప్పిడి నాగరాజు,ఎంపీడీవో శ్రీను ఆధ్వర్యంలో పోలింగ్ సామాగ్రిని తరలించారు.అనంతరం వారు మాట్లాడుతూ..వరంగల్,నల్గొండ,ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ మండల కేంద్రంలో పోలింగ్ బూత్ నెంబర్ 165,166 ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.నేడు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు జరగనున్నది తెలిపారు.పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఈసీ,జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల పోలింగ్ సిబ్బంది, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తొలి అక్షరం/ఇనుగుర్తి,మే26:**ఇనుగుర్తి మండల కేంద్రం ఇనుగుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1984-85 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయుల ఇండ్లకు వెళ్లి శాలువాలతో సత్కరించారు.ఈ క్రమంలో చిన్ననాగారంలోని తెలుగు ఉపాధ్యాయులు పంజాల సత్తయ్య ను కలిసి సన్మానించారు.తెలుగు పాఠాలు చెప్పిన తీరును వర్ణించుకున్నారు.అనంతరం సమ్మేళనంలో వారు చదువుకున్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.సాధక బాధకాలను చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దీకొండ వెంకన్న గౌడ్,వెంకటేశ్వర్లు,కొయ్యడి వెంకన్న గౌడ్,సునిత, అనిత,గీత,భాగ్యమ్మ, సంధ్యారాణి,పుష్ప, మంగతాయారు,ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్,తల్లాడి వెంకటేశ్వర్లు,బైరు చిన్న సత్తయ్య గౌడ్,ధూబర్ల సాయిలు,యాదవ్,రాఘవాచార్యులు, వెంకటరెడ్డి,రవీందర్,పురుషోత్తం రెడ్డి,గుంశావళి,దేవేందర్,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపిద్దాం

#### -ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టుభద్రుల ఓటు వేసి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

#### -కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్



**తొలి అక్షరం/తిరుమలయపాలెం,మే26:**నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టుబద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్తలు సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

### ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలి

#### -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే26:**అన్యాయాన్ని ప్రశ్నిస్తానని స్వంత యుట్యూబ్ ఛానల్ పేపర్ పెట్టుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులని ప్రజాప్రతినిధులను బెదిరించి అక్రమాలకు పాల్పడిన తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు ఈనెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలో ని తిరుమలాయపాలెంలో విలేకరులతో మాట్లాడుతూ...పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి పట్టుభద్రుల ఓటర్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన కోరారు.ప్రస్తుత ప్రభుత్వం లో రైతులకు,నిరుద్యోగులకు సామాన్య ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను చూస్తూ మౌనం వహిస్తు అందరినీ మోసం చేసిన తీన్మార్ మల్లన్న ప్రజల పక్షాన ఎక్కడ పోరాడాడని ప్రశ్నించారు.ప్రజా సమస్యలను వెలిగెత్తి సాటే పట్టభద్రుల సమస్యలను పరిష్కరించే నాయకుడు ప్రజల మనిషి ప్రజా సేవకుడు ప్రశ్నించే గొంతుక వివాధరహితుడు ఉన్నత విద్యావంతులు రాకేష్ రెడ్డి కి నిరుద్యోగ యువత మద్దతు ప్రకటించి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి అవకాశవాద రాజకీయనాయకులకు గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.

## పూర్ణచందర్ నీ కోల్పోవడం చాలా బాధాకరం



### -మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్

తొలి అక్షరం/నెల్లికుదురు,మే26: కాంగ్రెస్ కిసాన్ సెల్ నెల్లికుదురు మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్ మృతి చెందడం చాలా బాధాకరమని మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విచారం వ్యక్తం చేశారు.ఆదివారం నెల్లికుదురు మండల కేంద్రంలో ఆయన 11వ రోజు కార్యక్రమంలో హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్త నుంచి అంచలంచలుగా ఎదిగి మండల కిసాన్ సెల్ అధ్యక్షులుగా రైతుల సమస్యల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి పూర్ణచందర్ అని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. నివాళులు అర్పించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు నాయకులు గంజి గోవర్ధన్ గడ్డం అరుణ్ కుమార్ వెన్నాం క్రాంతి రెడ్డి,గుండ్లపల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే26:**ఖమ్మం,నల్లగొండ,వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది.సోమవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుంది.ఈ నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు.తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 388,389 రెండు పోలింగ్ బూత్ ల లో 2468 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు వీరిలో పురుషులు 1578 స్త్రీలు 888 మంది ఇతరులు ఒకరు ఉన్నారు పోలింగ్ కేంద్రాని కి అన్ని రకాల పోలింగ్ సామాగ్రి తొ పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు.పోలింగ్ కేంద్రాలలో కి వచ్చిన ప్రభుత్వ ఎన్నికల సిబ్బందికి అన్ని రకాల వసతులతో ఏర్పాట్లు ఓటర్లు క్యూ పద్ధతి లో వెళ్లేందుకు మంచినీరు, విద్యుత్తు సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్లు క్షేత్రస్థాయిలో వసతులు పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ కోసం సరైన విద్యుత్తు సౌకర్యం,వసతులు ఏర్పాటు చేశారు.ఎన్నికల సమయంలో పోలింగ్ కు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్ రెడ్డి తాసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో శేషాద్రి రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత రిటర్నింగ్ అధికారి లు, ఎఈ ఆర్ ఓ లు ఆయా శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.సోమవారం ఉదయం 6 గంటలకు పోలింగ్ ఏజెంట్లను నియమించుకుని మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభిస్తారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత అన్ని బ్యాలెట్ బాక్సులు నల్లగొండలోని దుప్పలపల్లి వేర్ హౌసింగ్ గౌడన్స్‌కు చేరుకోనున్నాయి. జూన్ 5న ఓట్లను లెక్కిస్తారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపిద్దాం



### -ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మహిళా పట్టబద్ధుల ఓటు వేసి గెలిపించాలి

### -రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే26:** నల్గొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి అన్నారు ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న మహిళ పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్తలు సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఆమె వెంట మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు ఉన్నారు.

### మానవత్వం చాటిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్






**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే26:** మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో తిరువనంతపురం వెళ్ళేశబరి ఎక్స్ప్రెస్ రైలు దాదాపు 4 గంటలు ఆగిపోవడంతో ప్రయాణికులు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఫోన్ చేసి ట్రైన్ లోని మహిళలు చిన్నపిల్లలు ఇబ్బంది పడుతుతున్నారని తెలియజేయడంతో ఎమ్మెల్యే వెంటనే వెళ్లి రైల్వే సిబ్బందితో మాట్లాడి అనంతరం ప్రయాణికులకు 4 వేల వాటర్ బాటిల్స్, 6వేల బిస్కెట్స్ ప్యాకిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ప్రయాణికులు ఆనందంతో ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలి

#### -తిరుమలాయపాలెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాజ సత్యనారాయణ



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే26:**ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటి నుండి ప్రభుత్వ సంపద వృదా కాకుండ ప్రజా పాలకులుగా పాలన అందించే కృషి చేస్తున్నారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగ యువతకు దైర్యం ఇస్తూ నిష్పక్షపాతంగా అర్హత గల వారికి ఉద్యోగం లభించే విదంగా ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వానికి పట్టభద్రులు అందరూ మద్దతుగా నిలివాలని విజ్ఞప్తి.మండల వ్యాప్తంగా ఉన్న యువజన కాంగ్రెస్ శ్రేణులు మీ మీ గ్రామాల్లో ఉన్న గ్రాడ్యుయేట్ వోటర్లను వోటింగ్ చేయించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### ఈనెల 29న రామానందా చటర్జీ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

#### -టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,మే26:**నెల 29న భారతదేశ తొలి జర్నలిజం పితామహుడు దివంగత రామానందా చటర్జీ 159వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలనీ టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు అన్నారు.

.టీవైజెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాజు,ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో రామానందా చటర్జీ 159 వ జయంతి వేడుకలను మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లిలో నిర్వహిస్తున్నారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా టీ వైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ని ఆహ్వానించడం జరిగిందనీ వారు తెలిపారు. ఈ సందర్భగా డాక్టర్ తనుగుల జితేందర్ రావు మాట్లాడుతూ...టీవైజెఎఫ్ యూనియన్ సభ్యులందరూ కలిసికట్టుగా వచ్చి ఐక్యమత్యంతో జయంతిని విజయవంతంగా జరపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

### పట్ట భద్రులు ఎమ్మెల్సీ గా బిజేపి ని గెలిపించాలి

#### -బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్



**తొలి అక్షరం/మరిపెడ,మే26:**పట్టభద్రుల ఎమ్మెల్సీ భాజపా అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ కోరారు.ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ...ఇతర పార్టీల అభ్యర్థుల వలే కాకుండా 35 సంవత్సరాలుగా పార్టీకి కట్టుబడి నిజమైన కార్యకర్తగా పనిచేస్తున్న ఉన్నత విద్యావంతుడు పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన కలిగిన నాయకుడు,గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మన ఇంట్లో మనిషిగా కలిసిపోయే నాయకుడని,సమస్య ఏదైనా శక్తి వంచన లేకుండా పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడని అటువంటి నాయకుడిని శాసనమండలికి పంపించాలని అన్నారు.నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శాసనమండలి మన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్ పేపర్ లోని సీరియల్ నెంబర్ 1 ప్రక్కన బాక్సులో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పేరు,ఆ పక్కన బాక్సులో, ప్రేమేందర్ రెడ్డి ఫోటో ఉంటుందని ఫోటో పక్కన బాక్స్ లో 1 అంకె వేయాలని కోరారు.మీతో పాటు మీ పరిచయస్తులకు కూడా తెలిపి ఓటు వేయించ గలరని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు సొంటి రజినీ కాంత్ గౌడ్,సురేష్,నాగరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

# ఆకలి నరకపు వాకిలి

ఆకలి తెరిచిన/ రౌరవ నరకపు వాకిలి/ హృదయపు మెత్తని చోటుల/ గీరే జంతువు ఆకలి/ బ్రహ్మాండం దద్దరిలి/ బ్రద్దలైన ఏదో ధ్వని' అంటాడు అలూరి బైరాగి. ఆకలి హోరు ముందు పిడుగైనా వినిపించదు. ఆకలి కమ్మిన కళ్లకు ప్రపంచమే కనిపించదు. పేదవాడి కడుపు కరువు తీర్చలేని నాగరికత ఇది. తల్లి గర్భం నుంచి ఈ భూమిపైకి అడుగుపెట్టిన క్షణం నుంచి భాష రాకపోయినా, బంధం అర్థం కాకపోయినా%ొ% ఆకలి బాధ మాత్రం అర్థమౌతుంది. ఈ భూమ్మీద ఆకలి తెలియని జీవి లేదు. ఆకలి తీర్చుకోడానికి నిరంతర పోరాటం తప్పనిసరి. ఆకలితో పోరాటం మనిషికి ఈనాటిది కాదు. ప్రపంచం సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా%ొ% జనం ఆకలి మాత్రం తీర్చలేకపోతున్నారు. అంతరిక్షంలోకి దూసుకుపోతున్న రోజుల్లోనూ నిత్యం పస్తులు, పసిబిడ్డల ఆకలి కేకలు%ొ% తగలబడుతున్న కాష్టం నుంచి వినిపించే చిటపటల్లా మండుతూనే వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 53 దేశాల్లో సుమారుగా 11.3 కోట్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. కనీసం ఒక్కపూట కూడా కడుపు నింపుకోలేని దుస్థితిలో వున్నారని సాక్షాత్తూ ఐరాసనే వెల్లడించింది. 'అసలు మనిషిని చైతన్యవంతంగా చేసేదేమిటో తెలుసా? ఆకలి. ఒక్క మనిషినే కాదు, సృష్టిలో ప్రతి జీవికీ కూడా%ొ% ఆకలి తీరిన మీదటే అన్నీ%ొ%' అంటారో రచయిత్రి. 'అన్నపు రాశులు ఒకచోట/ ఆకలి మంటలు మరోచోట/ హంస తూలికలు ఒకచోట/ అలసిన దేహాలొకచోట' అంటారు కాళోజీ. మోడీ ఏలుబడి మొదలైన ఈ పదేళ్లు%ొ% దేశం అనుభవిస్తున్న దురవస్థకు సజీవ సాక్ష్యాలు. మోడీ పాలనలో అదానీ, అంబానీలు దేశంలోనే అత్యంత శ్రీమంతులుగా చలామణి అవుతుండగా, పేదలు మరింత నిరుపేదలుగా మార్చివేయబడుతున్నారు. దేశ సంపదను సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలే ఈ దుస్థితికి కారణం. చేసేందుకు ఉపాధి దొరకని పరిస్థితి, పని దొరికినా కరిగిపోతున్న నిజవేతనాలు వంటివాటితో సామాన్యులు కడుపునిండా తినలేకపోతున్నారు. తిన్నది కూడా పౌష్టికాహారం కాదు. పేదలు పట్టెడన్నం కోసం ఆకలి కేకలు పెట్టే దుస్థితికి దేశం చేరింది. గతంలో వున్న అంత్యోదయ కార్డులు నిరుపేదలకు, నిర్భాగ్యులకు ప్రయోజనకరంగా వుండేవి. రకరకాల నిబంధనలతో వాటిని అటకెక్కించారు. ప్రపంచ ఆకలి సూచీలో భారత్ దారుణమైన స్థితికి పడిపోయింది. 2023 సంవత్సరానికి గానూ మొత్తం 125 దేశాలను పరిగణనలోకి తీసుకొంటే 28.7 హంగర్ స్కోరుతో భారత్ 111వ స్థానంలో నిలిచింది. గతేడాది ర్యాంకుతో పోలిస్తే నాలుగు స్థానాలు దిగజారింది. ఈ ఆకలి కేకలు ఏ మానవత్వానికీ వినబడవు. ఎండిన డొక్కల్లో ఆవి చేస్తున్న రణం%ొ% కార్పొరేట్ల దోపిడీ సాక్షిగా మరణ శాసనాల్ని లిఖిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఆకలి, ఆహార అభద్రతతో పోరాడుతూనే ఉన్నారనేది కఠోర వాస్తవం. సాంకేతికత, వ్యవసాయంలో పురోగతి ఉన్నప్పటికీ, ప్రపంచం ఆకలి సంక్షోభంలో కూరుకుపోతోంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు పది మరణాలలో ఒకరిది ఆకలి మరణంగా నమోదవుతోంది. 8.28 కోట్ల మంది ప్రజలు దీర్ఘకాలికంగా పోషకాహార లోపంతో ఉన్నారు. ఈ గణాంకాలు భయంకరమైన వాస్తవిక చిత్రాన్ని ఆవిష్కరిస్తున్నాయి. ఆకలి, పేదరికం, నిరుద్యోగం, అవినీతి, అన్యాయం, మతోన్మాదం అలుముకున్న ఈ దేశం గమ్యం ఎటువైపు? ఈ దేశం నిజంగానే వికసిత్ భారత్ కావాలంటే-రైతులను శక్తివంతం చేయడం, సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ఆకలిని నిర్మూలించడంలో కీలకమైన దశలు. సామాజిక న్యాయం, ఆర్థిక స్థిరత్వం రెండింటినీ ప్రోత్సహిస్తూ, ఈ భూమ్మీద ఉన్న ప్రతి వ్యక్తికి పౌష్టికాహారం అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు కృషి చేయాలి. ప్రతి యేడాది మే 28న నిర్వహించే 'ప్రపంచ ఆకలి దినం' ఆకలి యొక్క వినాశకర ప్రభావాన్ని గుర్తు చేయడమే కాదు, మార్పునకు ఉత్ప్రేరకం కావాలి. 'ఆకలి దహిస్తూండబట్టి గానీ లేపోతే నేనూ/ ఈ ఉభయ సంధ్యల రంగులతో నా మానసాన్ని/ సింగారించుకుని వుందును' అంటారో కవి. ఆకలి, దాని వినాశకరమైన పరిణామాల నుంచి బయటపడి ప్రతి ఒక్కరూ సమున్నతంగా జీవించే ఆకలిలేని ప్రపంచం కోసం కృషి చేయాలి. అందుకు తగిన విధంగా ప్రభుత్వాల విధానాలను మార్చాలి.

# విధానాలే ప్రధానంగా ఎన్నికల పోరాటం



తీవ్ర స్థాయిలో జరిగిన ఎన్నికల పోరాటం ముగింపు దశకు చేరుకుంది. వచ్చే ఆదివారం లోగానే ఎగ్జిట్ పోల్స్ వచ్చేస్తాయి. స్థూలంగా రాజకీయ చిత్రం గోచరమవుతుంది. ఎందుకంటే 2024 ఎన్నికల పోరాటం వివిధ పక్షాలకు పెద్ద సవాల్‌గానే మారింది. లౌకికతత్వం, కేంద్ర పెత్తనం, మోడీ నిరంకుశ పోకడలు పెద్ద చర్చకే దారితీశాయి. తెలుగు రాష్ట్రాలలో ఎ.పి ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ మలి విజయమా లేక చంద్రబాబు నాయుడు ఎన్‌డిఎ పునరాగమనమా అన్నది దేశవ్యాపిత ఆసక్తి నెలకొంది. తెలంగాణలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తొలి కాంగ్రెస్ ప్రభుత్వం లోక్‌సభ స్థానాలలో ఆధిక్యత సాధించి స్థిరపడుతుందా, బిఆర్ఎస్ భవిష్యత్ ఎలా వుంటుంది, బిజెపి పెరుగుతుందా అన్న అంశం కూడా ఉత్కంఠ కలిగించింది. జాతీయ స్థాయిలో బిజెపి ఎన్‌డిఎ కూటమి, కాంగ్రెస్ 'ఇండియా' వేదిక, ప్రాంతీయ పార్టీలూ వామపక్షాలూ హోరాహోరీగా తలపడిన ఈ పోరాటంలో ప్రజల తీర్పు ఎలా వుంటుందనేది జూన్ నాలుగున తేలిపోతుంది. దీనిపై పలురకాల విశ్లేషణలు, సర్వేలు, అంచనాలు, వాదోపవాదాలు, తిట్లూ శాపనార్థాలూ సాగిపోతున్నాయి. బహుశా ఫలితాల తర్వాతా ఈ వాతావరణం కొద్ది రోజులపాటు కొనసాగుతుంటుంది. ఈ నేపథ్యంలో మౌలికంగా మీడియా సంస్థల, సంఘాల, నేతల పాత్ర ఏంటి అన్నది ఇప్పుడు మనం తేరిపార చూసే అవకాశమేర్పడింది. ఫలితాలతో నిమిత్తం లేకుండా ఈ ఎన్నికల పోరాటం నేర్పిన పాఠమేంటి అన్నది చెప్పుకునే సందర్భం ఇది. ఈ ఎన్నికల పోరాటం వివాదాల నుంచి విధానాల వైపు, వ్యక్తుల నుంచి వ్యవస్థల వైపు మరలించడం సైద్ధాంతిక శక్తుల తొలి విజయం. ఓసారి వెనక్కు తిరిగి చూస్తే విశ్వగురు మోడీ విజయ యాత్రలా మార్చి 'అబ్ కీ బార్ చార్ సౌ పార్' (ఈ సారి నాలుగు వందల సీట్లు) అంటూ హంగామాగా మొదలైంది. ఇప్పుడెవరూ ఆ మాట అనడం లేదు. అసలు ఆ మాటే మాది కాదు, ప్రజల నుంచి తీసుకున్నామని మోడీనే చెప్పుకోవలసిన స్థితి. బిజెపికి బాగా అనుకూలంగా మాట్లాడే సంస్థలూ వ్యక్తులూ కూడా ఏదో విధంగా మెజార్టీ వస్తుందని సరిపెడుతున్నారు. ప్రశాంత్ కిషోర్, సి ఓటర్ యోగేంద్ర దేశ్‌ముఖ్, యోగేంద్ర యాదవ్ ఇలా రకరకాల వ్యక్తులను తీసుకుంటే 300కు దగ్గరగా సరిపెడుతున్నారు. తాజాగా అంచనాలు విడుదల చేసిన యోగేంద్ర యాదవ్ కూడా బిజెపికి మెజార్టీ రాదంటూనే మిత్రపక్షాలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేయొచ్చని చెబుతున్నారు. అమెరికా నుంచి కూడా కొందరు మేధావులు తరలి వచ్చి మోడీ విజయం అంటూ అంచనాలు ప్రకటించి వెళ్లారు. ఆర్ఎస్ఎస్‌తో బంధమే దెబ్బ తీస్తుందన్న భయంతో బిజెపితో దానిపై ఆధారపడి లేదని నడ్డాతో అనిపించి మరో నాటకం నడిపించారు. మరో వంక బిజెపి యేతర ప్రభుత్వమే వస్తుందని 'ఇండియా' వేదిక నాయకులంటున్నారు. కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, జైరాం రమేష్, చిదంబరం వంటి వారు ఆ మేరకు వివరంగా ప్రకటనలు చేశారు. బిజెపికి పోటీ కాంగ్రెస్ మాత్రమేనన్న వాదనలూ తగ్గి 100-125 దాటవని చెబుతున్నారు. మరో వంక మమతా బెనర్జీ వంటి అవకాశవాదులు తాము 'ఇండియా'ను బయటి నుంచే బలపరుస్తామంటూ తదుపరి ఎత్తులకు అవకాశం అట్టి పెట్టుకుంటున్నారు. చంద్రబాబు నేరుగా పొత్తు పెట్టుకోగా జగన్ వంటి వారు తమపై ఆధారపడి మోడీ రావాలని కలలు కంటున్నారు. ఏతావాతా వీరంతా కూడా బిజెపి ప్రత్యక్ష, పరోక్ష దోస్తులే గనక ఎలాగో సర్కారులోకి వస్తామని మోడీ, అమిత్ షా వంటి వారు ఆశలు పెట్టుకున్నారు. యు.పి లో సమాజ్‌వాదీ పార్టీ బాగా పుంజుకోవడం, బీహార్‌లో తేజస్వి యాదవ్ నాయకత్వంలో 'ఇండియా'కు మెరుగైన అవకాశాలు, కర్ణాటకలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో వుండటం సానుకూల అంశాలుగా భావిస్తున్నా రెండు ప్రధాన పార్టీలూ పోటీ పడే హిందీ రాష్ట్రాలలో ఏం జరుగుతుందనేది తేలని అంశమే. మహారాష్ట్రలో వివిధ ప్రాంతీయ పార్టీలలో చీలిక వర్గాలు సృష్టించి బిజెపి కొంచెం అనుకూలత తెచ్చుకున్నట్టు కనిపిస్తుంది. తమిళనాడు, కేరళ కూడా స్పష్టంగా ఎన్‌డిఎకు అవకాశమే లేని రాష్ట్రాలుగా వున్నాయి. ఈ విధంగా చూస్తే మోడీ మోతకు చిల్లు పడిందనేది స్పష్టమే. అంతేగాక ఆయన విశ్వగురు ముసుగు తీసేసి నేరుగా విద్వేష వాక్కులలోకి దిగవలసి వచ్చింది. ముస్లింలకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలపై చివరకు ఎంతో కొంత ఎన్నికల సంఘమే స్పందించవలసి వచ్చింది. అయితే ఎన్నికల సంఘం పాత్రపై ఇప్పటికీ నీలినీడలు అలుముకునే వున్నాయి. 17సి ఫారం ప్రకారం పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్లు వేసిన వారి సంఖ్యను బహిర్గతం చేయడానికి ఎన్నికల సంఘం నిరాకరిస్తున్నది. బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతల మతతత్వ ప్రచారాన్ని, ఇతర పార్టీల నేతల ప్రతి విమర్శనూ ఒకే గాట కడుతున్నది. ఎ.పి లో మాచర్ల ఘటనలతో సహా అనేక సందర్భాల్లో ఎన్నికల సంఘ వ్యవహార శైలి విమర్శల పాలైంది. తెలంగాణ క్యాబినెట్ సమావేశానికి కూడా అనుమతించకుండా వివక్షకు పాల్పడింది. రేపటి ఫలితాల తర్వాత ఈ అంశాలన్నీ కూడా ముందుకు రానున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోనైతే కేవలం టిడిపి, వైసిపి మధ్య యుద్ధంగా ఇంకా చెప్పాలంటే జగన్, చంద్రబాబు పోరాటంగా మొదలైంది. చంద్రబాబు అరెస్టు, కేసుల తర్వాత ఇది పరాకాష్టకు చేరింది. ఈ మధ్యలో బిజెపి, ఎన్‌డిఎలో భాగమైన జనసేన పవన్ కళ్యాణ్ అసలు కేంద్రం ఊసే లేకుండా కేవలం వైసిపి వ్యతిరేక ఓట్లు చీలనివ్వకపోవడం అంటూ కొత్త పాట తెచ్చారు. బిజెపితో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నా విడిగా లౌకిక పార్టీలూ ఆయనతో కలవ వచ్చనే పల్లవీ కొన్ని వైపుల నుంచి వినిపించింది. జగన్‌తో ఆస్తి వివాదాల కారణంగా దూరమైన షర్మిల తెలంగాణ నుంచి ఎ.పి కాంగ్రెస్‌లో ప్రవేశించారు. ఈ పరిస్థితుల్లోనే సిపిఎం ఇతర లౌకిక ప్రజాస్వామికవాద శక్తులతో కలసి బిజెపితో జట్టు కట్టిన టిడిపి కూటమి, నిరంతరం బలపర్చే వైసిపి రెంటినీ ఓడించాలనే విధానంతో 'ఇండియా' ఆవిర్భావానికి కృషి చేసింది. ఈ క్రమంలోనే వామపక్షాలూ కాంగ్రెస్ కలసి పోరాడాయి. రాజధానికి సహాయం, ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, పోలవరం, విభజన హామీలు, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి అంశాలు తెర మీదకు వచ్చాయి. ఆఖరుకు షర్మిల కూడా చంద్రబాబు, జగన్ బిజెపికి లోబడిపోయారనే అంశం నొక్కి చెప్పారు. పోలింగ్ చివరి దశలో మల్లికార్జున ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి రాజా వంటి వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో ఎన్నికల పోరాట స్వరూపం మారింది. ముస్లిం రిజర్వేషన్లపై మోడీ బిజెపి వైఖరిని చంద్రబాబు, జగన్ ఉభయులూ తోసిపుచ్చవలసి వచ్చింది. విశాఖ ఉక్కుపై ఎన్నికల ఫోకస్ మారిందని 'హిందూ' వంటి పత్రిక రాసింది. ఇదంతా మొదట బయలుదేరిన నాటి తీరుకు భిన్నమైన సన్నివేశమే. తెలంగాణలోనూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకే పరిమితమైన రాజకీయ రణం కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం (భువనగిరి మినహా) కలసికట్టుగా కదలడంతో కొత్త రూపు తీసుకున్నది. 'ఇండియా' వేదిక, బిజెపి, బిఆర్ఎస్ త్రిముఖ సమరంగా మారింది. ఇదే ఇప్పుడు శాసనమండలి ఉప ఎన్నికలలోనూ కొనసాగుతున్నది. గతంలో ఎవరు ఏం మాట్లాడారనే మీమాంస కన్నా లౌకిక శక్తులు దేశవ్యాపితంగా చేస్తున్న పోరాటంలో తెలంగాణ భాగం కావడం, బిజెపిని ఓడించడం కీలకమనే వాస్తవికత సిపిఎం ప్రదర్శించింది. ముఖ్యమంత్రి రేవంత్‌ది బిజెపి పట్ల మెతక వైఖరి అంటూ వచ్చిన అభిప్రాయాలను స్వయంగా తోసిపుచ్చవలసి వచ్చింది. విచిత్రమేమంటే లోక్‌సభ ఎన్నికల తర్వాత రాజకీయ పునస్సమీకరణ జరుగుతుందని, రేవంత్ బిజెపిలోకి వెళతారనీ బిఆర్ఎస్ ఇప్పటికీ ప్రచారం చేస్తున్నది. మరో వైపున బిఆర్ఎస్ లోంచి 25 మంది ఎంఎల్ఎలు కాంగ్రెస్ లోకి వెళతారని కిషన్‌రెడ్డి అంటున్నారు. రాజకీయ దుమారం ఏ స్థాయిలో వుందో తెలుసుకోవడానికి ఈ ఉదాహరణలు చాలు. ఎ.పి లో ఎవరు అధికారంలోకి వస్తారనే దానిపైనా తెలంగాణలో ఎవరికి ఎక్కువ స్థానాలు వస్తాయనే దానిపైనా ఇప్పటికీ రెండు రకాల అంచనాలు హోరాహోరీగా సాగుతూనే వున్నాయి. ఆ జోస్యాలతో నిమిత్తం లేకుండా ఒక రాజకీయ వాతావరణం తేవడమే వామపక్షాలు సాధించిన సత్ఫలితం. ఇందుకు ఇతర లౌకిక ప్రజానుకూల శక్తుల సహకారం లభించింది. తెలుగు మీడియాలో మొదటి నుంచి పాలక వర్గాల ప్రాబల్యం ఏదో ఒక వర్గాన్ని భుజాన మోయడం పరిపాటి. వర్తమాన ఘట్టంలో మరీ బాహాటంగా రెండుగా చీలిన మీడియా వైసిపి, టిడిపి, బిజెపి మధ్య మొగ్గును చూపించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మీడియాపై ఆగ్రహానుగ్రహాలు బాహాటంగానే ప్రదర్శించాయి. ప్రాంతీయ అధికారం తప్ప జాతీయ రాజకీయాల స్పృహ కూడా వదలిపెట్టి వారినో వీరినో గెలిపించడమే లక్ష్యంగా పాక్షిక చిత్రం ఇచ్చింది. తమకు నచ్చిన, చూపిన అంశాల విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసింది. రాజ్యాంగ అంశాలను కూడా స్థానిక రాజకీయ కోణంతోనే చిత్రిస్తూ ప్రజల దృష్టిని దారి మళ్లించింది. ఉద్యమాలనూ, బహిరంగ విషయాలను కూడా తమ ప్రయోజనాలకు అనుగుణంగా ఇటో అటో ఇస్తూ వచ్చింది. కుల మత ధోరణులు, అసభ్య దూషణలు, అమానుష దాడులూ నిత్యకృత్యంగా మారాయి. అక్రమ ధనం వికటాట్టహాసం చేసింది. సైద్ధాంతిక నిబద్ధత లేకుండా బిజెపిని మోసిన జనసేన అధినేత సినిమా అభిమానాల నేపథ్యం కూడా చర్చను పక్కదోవ పట్టించడానికి కారణమైంది. విస్తారంగా పెరిగిన సోషల్ మీడియా సోపానంగా అప్రధాన వివాదాలే సమయాన్ని బుర్రలనూ ఆక్రమించి వాతావరణాన్ని కలుషితం చేశాయి. ఇంతటి పరిస్థితిలోనూ ఎంతో కొంత చర్చ పట్టాలపై వుందంటే దానికి కారణం 'ప్రజాశక్తి' వంటి నిబద్ధ పత్రికలు, ప్రజాపక్ష ఉద్యమాలు, శక్తులూ నిర్వహించిన విస్పష్టమైన పాత్ర మాత్రమే. ఎన్నికల పోరాటంలోనూ పోలింగ్ అనంతరం కూడా ఉద్రిక్తతలు పెంచడానికి రకరకాల పాచికలు వేసినా ప్రజలు ప్రశాంతత కాపాడుకున్నారు. రేపు తుది తీర్పు వెలువడే వరకూ ఇదే చైతన్యంతో, అప్రమత్తతతో వుండాలని కోరుకుందాం. పాలక వర్గాలు రాజకీయ ప్రయోజనాల కోసం, పదవుల కోసం రగిలించిన వివాదాలు, సృష్టించిన వైరాలూ, వివాద విద్వేషాలు పక్కకు నెట్టి ప్రజల ఐక్యత కాపాడుకోవాలి. పదేళ్లు పూర్తి చేసుకుంటున్న విభజిత రాష్ట్రాల సమస్యలు పరిష్కరించుకుంటూ మత రాజకీయాలను ఆమడ దూరం కొట్టడానికి మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరముంది. అందుకు విరుద్ధమైన సంకుచిత పోకడలూ అల్పిష్టి తగాదాలను దూరం కొడదాం. ప్రగతిశీల శక్తుల ఐక్యతే ప్రజాస్వామ్యానికి నిజమైన రక్షణ.

# కందుకూరి జీవితమంతా కదనరంగమే

సంఘ సంస్కర్తగా, నవయుగ వైతాళికుడిగా, స్త్రీ విద్య కోసం పాటుపడిన, మూఢాచారాలకు వ్యతిరేకంగా జీవితాన్ని గడిపిన కందుకూరి వీరేశలింగం బహుముఖ ప్రజ్ఞావంతుడు. సుబ్బారాయుడు, పున్నమ్మ దంపతుల ఏకైక సంతానంగా 1848 ఏప్రిల్16న రాజమహేంద్రవరంలో వీరేశలింగం జన్మించాడు. కార్యసాధకుడు, సాహసిగా జీవించిన కందుకూరి 1919 మే27న మద్రాస్‌లో మరణించారు. వీరేశలింగం జన్మించే నాటికి తెలుగునాట మూఢాచారాలు, చాందసవాదంతో నిండిపోయి ఉంది. ఒకవైపు ఎనిమిది సంవత్సరాల బాలికలకు 60 సంవత్సరాలకు పైబడిన ముసలి వాళ్ళతో పెళ్లిళ్లు జరిగేవి. బాలికలు యుక్త వయస్కులు అయ్యేటప్పటికి వైధవ్య ప్రాప్తి, ఆ తర్వాత బోడి గుండ్లు చేయించి తెల్లచీరలు కట్టబెట్టి కురూపులను చేసేదీ సమాజం. ముండలని, రండలని పిలుస్తూ ఈసడింపులు, ఛీత్కారాలు. ఇంటా, బైటా కూడా అన్ని సామాజిక కార్యకలాపాల నుండి బహిష్కారాలు. మూఢాచారాలను మాటల్లో వ్యతిరేకించడం మాత్రమే చేయకుండా ఆచరించి చూపాడు వీరేశలింగం. కోరంగిలో ఇంగ్లీషులో హెడ్మాస్టర్ గిరీలో అమావాస్య రోజున చేరి అక్కడ పూర్వాచార పారాయణుల్ని, పెద్దల్ని ఆశ్చర్యపరిచాడు. తన ఖగోళ, జ్యోతిష్యాది శాస్త్ర పరిజ్ఞానంతో వారి పిడివాదాన్ని కొట్టిపారేశాడు. ఆరోజు కూడా తక్కిన రోజుల్లాంటిద్దేనని వాదించాడు. సనాతన సాంప్రదాయవాది అయిన తన తల్లి మాటను కాదనలేక వీరేశలింగం ఓ భూతవైద్యుడ్ని ఇంట్లోకి రానిచ్చాడు. అంధ విశ్వాసాలను అడ్డంపెట్టుకుని ఆవిడ దగ్గర నుంచి డబ్బు గుంజాలన్న ప్రయత్నాన్ని వీరేశలింగం అడ్డుకున్నాడు. మూఢ విశ్వాసాలను పోగొట్టాలంటే ప్రకృతి శాస్త్ర విజ్ఞానాన్ని వ్యాప్తి చేయటం అవసరమని వీరేశలింగం నాడే గుర్తించారు. అందుకోసం పదార్థ వివేక శాస్త్రాన్ని ప్రశ్నోత్తరాల రూపంలో అనువదించి ముద్రించారు. తెలుగులో ప్రకృతి శాస్త్రాలు లేని లోపాన్ని నివారించడానికి కొంత కృషి చేశారు. మన దేశంలో శాస్త్ర విజ్ఞానం వెనుక పట్టు పట్టడానికి గల కారణాన్ని ఇంటి పెరటిలో ఉన్న అరటి చెట్టుకి కొసనుండిగాక మధ్య నుండి చీల్చుకొని వచ్చిన పూవుకు వేసిన గెల అరిష్టదాయకమని, అందువలన ఆ చెట్టును కొట్టించి వేయమని చాలామంది చెప్పారు. వారి మాటలను వీరేశలింగం పట్టించుకోలేదు. ఇంటి దూలానికి పట్టిన తేనెపట్టు అశుభ సూచికమని పలువురు పలు విధాలుగా చెప్పారు. వీరేశలింగం వినలేదు. మంచి రోజు చూసుకుని ఉద్యోగంలో చేరమని ఇంటిలోని వారు, బంధువులు బతిమాలారు. కాని ఆయన అమావాస్య నాడు ఉద్యోగంలో చేరాడు. ఆయన మద్రాస్‌లో ఉండగా చారల గుర్రం కొన్న యజమానికి "ప్రాణగండం" ఉందని అందరూ భయపడ సాగారు. వీరేశలింగం దానిని చౌకగా కొని పగలు రేయి దాని సేవలు పొందారు. ఇలాంటి నిర్దిష్టమైన ఆచరణ అనుయాయులకు ఆయన పట్ల విశ్వాసాన్ని పెంచింది. ప్రతి స్త్రీకి విద్య విలువైన ఆభరణం అని నమ్మాడు. "స్త్రీ విద్య హిందూ శాస్త్ర సమ్మతము కాదని, పూర్వాచార విరుద్ధమని, స్త్రీ విద్యాభ్యాసం వలన కీడు మూడునను వాదములు%ొ%సహజ ప్రవీణురాలైన స్త్రీలపై ఆధిపత్యం కొరకు చేయు అధర్మ ప్రేలాపనలని, వీటిని తిరస్కరించాలి." అన్నాడు. స్త్రీల స్థితి బాగుపడనిదే దేశం బాగుపడదని విశ్వసించిన వీరేశలింగం వారిని చైతన్యవంతుల్ని చేసేందుకు విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించారు. వీరేశలింగం బాలికల పాఠశాలలను నిర్మిం చారు. స్త్రీ ఉపాధ్యాయుల్ని నియమించారు. 13 సంవత్సరాల లోపే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసేయాలనే ఆచారం పేరుతో కన్యాశుల్కం తీసుకుని ఆడపిల్లలకు ముసలివారికి పెళ్లిళ్లు చేసేవారు. కొద్ది కాలంలో భర్త చనిపోతే స్త్రీలను భౌతిక, మానసిక హింసకు గురిచేసి కృంగి కృశించిపోయేలా చేస్తున్న దయనీయ స్థితిని పోగొట్టడం కోసం వితంతు వివాహాలు చేసే ఉద్యమాన్ని వీరేశలింగం సాగించారు. 112 వితంతు వివాహాలను చేయించారు. ఆయన కృషికి ఎన్నో ఆటంకాలు ఎదురయ్యాయి. అయినా పట్టుదలగా ప్రయత్నం చేశారు. అనేక మంది యువతీ యువకులతో పాటు వీరేశలింగం భార్య రాజ్యలక్ష్మమ్మ ఈ కృషిలో ఎంతో ఆదర్శంగా వెన్నుదన్నుగా నిలిచారు. నినాదాలకు పరిమితమైన రాజకీయాల వలన నిర్దిష్టమైన కార్యాచరణగల సంస్కరణ ఉద్యమాలు వెనుకపట్టు పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాలు, సంఘసంస్కరణ రెండూ ఆరోగ్యకరంగా అభివృద్ధి చెందాలని "జీవిత చరిత్ర" చేసిన 'విజ్ఞాపనము'లో ఆకాంక్షించారు. 'రాజ్యాంగ పరమైన స్వాతంత్ర్యం వలన ఉపయోగముందనుట ఒక మధుర స్వప్నం. ఆ కల నిజం కావాలంటే మనం కుల, మత, భాషాపరమైన సంస్కరణలు అవలంభించాలి. సంఘంలో ఐక్యతకు సంస్కరణ ఉద్యమం తోడ్పడుతుంది. అలాంటి ఐకమత్యంతో మనం అభివృద్ధి సాధించగల'మని నమ్మిన మార్గదర్శి కందుకూరి. సమాజ హితం కోసం వీరేశలింగం సాహిత్యాన్ని మహత్తర సాధనంగా ఎంచుకున్నారు. తెలుగు నాటకాలు రాయటం 1860లోనే ప్రారంభమైనా తొలి ప్రదర్శన మాత్రం 1880లో జరిగింది. "వ్యవహార ధర్మబోధిని" అనే పేరుతో వీరేశలింగం తొలి రంగస్థల ప్రదర్శనతో ప్రథమ ఆధునిక ఆంధ్ర నాటక ప్రయోక్తగా గుర్తింపు పొందారు. శతాధిక గ్రంథకర్త అయిన వీరేశలింగం నాటక రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆ మహనీయుని జయంతి రోజైన ఏప్రిల్ 16 తెలుగు నాటక దినోత్సవంగా కళాకారులు స్వచ్ఛందంగా జరుపుకుంటున్నారు. సాహిత్య రచనల కృషిలో తొలి వికట కవిత్వం, తొలి వ్యంగ్య పరిహాస రచన, తొలి సాంఘిక నాటకం, తొలి నవల ఇలా అనేకానేక సాహితీ ప్రక్రియలలో తన చెరగని ముద్రను వేసుకుని తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. ఎన్నెన్నో ఆంగ్ల నాటకాలు అనువదించడమే కాక కాళిదాసు సంస్కృత నాటకం అభిజ్ఞాన శాకుంతలం, మాళవికాగ్ని మిత్రం, హర్షుని రత్నావళి వంటి రచనలను తెలుగులోకి అనువదించారు. స్వతంత్రంగా పలు పౌరాణిక, సాంఘిక నాటకాలు రాశాడు కందుకూరి. పూజలు, వ్రతాల పట్ల విముఖత ఉండేది. జంధ్యం తీసివేశారు. బ్రహ్మ సమాజ సిద్ధాంతాలు పాటించారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే మూఢనమ్మకాలు ఎంత తక్కువ వుంటే ఆ దేశం అంతగా అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని నమ్మిన ప్రజ్ఞాశాలి కందుకూరి. తను నమ్మిన ప్రతి అంశాన్ని ఆచరణలో పెట్టిన ధీశాలి. స్త్రీలను సమానంగా గౌరవించే కాలం, మూఢనమ్మకాలు నశించిపోయే స్థితి, అవినీతి లేని రాజకీయాలు, వ్యవస్థలు ఏర్పడే వరకూ ఆదర్శనీయుడే. ఆయన అందించిన స్ఫూర్తిదాయకమైన జీవితం మనకు ఆదర్శవంతమైంది, మార్గదర్శకమైనది. ఆయన లేవనెత్తిన, ప్రశ్నలు సంధించిన సమస్యలు నేటికీ సజీవంగా వున్నాయి.

# నిర్లక్ష్యం ఖరీదు 30కిపైగా నిండు ప్రాణాలు.. ఈ హత్యలకు బాధ్యులెవరు

రాజ్‌కోట్: ఇంతటి విషాదానికి కారణం ఏంటి ?.. ఇది ప్రమాదమేనా ?.. ఎవరి నిర్లక్ష్యం ఖరీదు ఈ నిండు ప్రాణాలు. ఈ హత్యకు బాధ్యులెవరు ?.. ముక్కుపచ్చలారని చిన్నారులను బలితీసుకుంది ఎవరు ? ఏ పాపం తెలియని అమాయకులను పొట్టనపెట్టుకుంది ఎవరు ? నిబంధనలు పాటించి ఉంటే.. భద్రతాపరమైన చర్యలు తీసుకుంటే.. ఇలాంటి ప్రమాదం జరిగేదా ?.. ఒకవేళ జరిగినా.. ప్రాణనష్టం ఈ స్థాయిలో ఉండేదా ?%ఉల్లాసంగా అక్కడికి వచ్చారు. ఎంతో సరదాగా గడుపుదామని అనుకున్నారు. కానీ మృత్యువు వారి వెనకే ఉందని ఆ చిన్నారులకు తెలియలేదు. తమ తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల ప్రాణాలు తమ కళ్ల ముందే కాలిబూడిదైపోతాయని వాళ్లు ఊహించలేదు. కానీ అదే జరిగింది. ఘోర ప్రమాదం అని చెబుతున్నా.. ఈ హత్యలకు బాధ్యులెవరో సమాధానం చెప్పేదెవరు.విషాదం.. ఊహకందని ఘోరం. ఎవరో చేసిన తప్పుకు ఎంతోమంది జీవితాలు అగ్నికి ఆహుతైపోయాయి. సెలవు రోజు సరదాగా గడుపుదామని వెళ్లిన వాళ్లు.. మృత్యుకౌగిలిలోకి చేరిపోయారు. ఒక్కసారిగా పొగలు. ఆ వెంటనే దట్టమైన మంటలు. ఏం జరుగుతుందో తెలిసేలోపే గాల్లో కలిసిపోయిన ప్రాణాలు. గుజరాత్ రాజ్‌కోట్‌లోని స్థానిక టీఆర్‌పీ గేమ్ జోన్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో జరిగింది ఇదే. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఏకంగా 30మందికి పైగా మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. అందులో 12 మంది పిల్లలు. ఊహించుకుంటేనే గుండె తరుక్కుపోతోంది. ఇక అక్కడి పరిస్థితి ఎలా ఉంటుందో చూస్తే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు.మంటల ధాటికి మాంసపు ముద్దలుగా మారిపోయిన పసి ప్రాణాలను చూసి.. తల్లిదండ్రుల గుండెలు బద్ధలైపోయాయి. అయ్యో ఇందుకేనా ఇక్కడికి వచ్చింది అంటూ రోదిస్తున్న వారి ఆర్తనాదాలు మిన్నంటిపోయాయి. చిన్నారులతో పాటు30 మంది కూడా అగ్నికి ఆహుతయ్యారు. వారిలో కొందరు ఎవరో కూడా తెలియని దయనీయ పరిస్థితి. గుర్తుపట్టలేనంతగా మారిపోయిన మృతదేహాల్లో తమ వాళ్లు ఉన్నారా ? అని బాధితులు ఉబికి వస్తున్న కన్నీళ్లతో ఎదురుచూస్తున్న దుస్థితి. మొత్తం చనిపోయిన వారి సంఖ్య 30 మంది అని అధికారులు ప్రకటించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆ సంఖ్య ఎంతవరకు వెళ్లొచ్చన్నది మరికొన్ని గంటలు గడిస్తే తప్ప చెప్పలేని పరిస్థితి. ఇక ప్రమాదంలో గాయపడ్డ వారి పరిస్థితి కూడా హృదయవిదారకమే. వారిలో ఎంతమంది పరిస్థితి విషమంగా ఉందన్నది తేలాల్సి

ఇంతటి విషాదానికి కారణం ఏంటి ?.. ఇది ప్రమాదమేనా ?.. ఎవరి నిర్లక్ష్యం ఖరీదు ఈ నిండు ప్రాణాలు. ఈ హత్యకు బాధ్యులెవరు ?.. ముక్కుపచ్చలారని చిన్నారులను బలితీసుకుంది ఎవరు ? ఏ పాపం తెలియని అమాయకులను పొట్టనపెట్టుకుంది ఎవరు ? నిబంధనలు పాటించి ఉంటే.. భద్రతాపరమైన చర్యలు తీసుకుంటే.. ఇలాంటి ప్రమాదం జరిగేదా ?.. ఒకవేళ జరిగినా.. ప్రాణనష్టం ఈ స్థాయిలో ఉండేదా ?.. వీటికి సమాధానం చెప్పేదెవరు ?.. ఎప్పటిలాగే సహాయక చర్యల తరువాత ప్రమాదానికి కారణాలు తెలుస్తాయి.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం అని అధికారులు, పాలకులు ఎప్పుడూ చెప్పే మాటలే ఇక్కడి కూడా వినిపిస్తున్నాయి. ఇంతకుమించి ఇలాంటి ఘటనల్లో బాధితులకు న్యాయం జరుగుతుందని ఆశించడం అత్యాశే



అవుతుందేమో..!రాజ్‌కోట్‌లో జరిగిన ఈ ఘోర ప్రమాదం వెనుక కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, అందిన సమాచారం ప్రకారం, %ట్రా% గేమ్ జోన్ పేరుతో ఈ స్థలంలో పెట్రో, డీజిల్ డబ్బాలను ఉంచినట్లు తెలుస్తోంది. దాని కారణంగా మంటలు చెలరేగాయంటున్నారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయి. %ట్రా% గేమ్ జోన్‌లో ఉంచిన జనరేటర్‌ను నడపడానికి 1500 నుండి 2000 లీటర్ల డీజిల్ నిల్వ ఉంచారు. అదేవిధంగా, గో కార్ రేసింగ్ కోసం కూడా ఇక్కడ 1000 నుండి 1500 లీటర్ల పెట్రోల్ ఉంది. మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ డబ్బాలకు మంటలు వ్యాపించాయి. దీంతో మంటలు మరింత వేగంగా ఎగిసిపడ్డాయి. ఇక్కడ మంటలు చాలా తీవ్రంగా ఉన్నాయి. గేమ్ జోన్ నిర్మాణం మొత్తం బూడిదైంది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఇక్కడ చాలా మంది ఉన్నారు. కాగా, గేమ్ జోన్ 'ఫైర్ నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్' కోసం దరఖాస్తు చేయలేదని రాజ్‌కోట్ డిప్యూటీ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ ఖరే చెప్పారు. "గేమింగ్ జోన్ వివరాలను పరిశీలిస్తున్నామన్నారు, అయితే ప్రాథమికంగా ఆపరేటర్లు అగ్నిమాపక కోసం దరఖాస్తు చేసుకున్నట్లు లేదా వారు రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి మరే ఇతర ఆమోదం కోసం దరఖాస్తు చేసుకోలేదు." అని స్వప్నిల్ ఖరే తెలిపారు.ఈ అగ్నిప్రమాదం తరువాత, పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. %ట్రా% గేమ్ జోన్ మేనేజర్ నితిన్ జైన్ తోపాటు గేమ్ జోన్ యాజమాని యువరాజ్ సింగ్ సోలంకిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం అర్ధరాత్రి వారిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే గేమ్ జోన్‌కు ముగ్గురు భాగస్వాములు ఉన్నారు. వీరిలో ప్రకాష్ జైన్, యువరాజ్ సింగ్ సోలంకి, రాహుల్ రాథోడ్ ఉన్నారు. ఇప్పుడు అగ్నిప్రమాదానికి గల కారణం, ఇక్కడి అనుమతి పత్రాల గురించి పోలీసులు వారిని విచారించనున్నారు.వాస్తవానికి, రాజ్‌కోట్‌లోని గేమ్ జోన్‌లో ప్రవేశ రుసుము శనివారం రూ. 99కి తగ్గించారు. వేసవి సెలవులు, వారాంతాల్లో, పిల్లలను ఆకర్షించడానికి గేమ్ జోన్ ద్వారా ఈ పథకం అమలు చేశారు. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడికి చేరుకున్నారు. గేమ్ జోన్‌లో చిన్నారులతో పాటు పలువురు వివిధ రకాల ఆటలను ఆస్వాదిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గేమ్ జోన్ ఎంట్రీ-ఎగ్జిట్ కోసం 6 నుండి 7 అడుగుల మార్గం మాత్రమే ఉండటంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని అధికారులు తెలిపారు.రాజ్‌కోట్‌లో జరిగిన ఈ ఘోర ప్రమాదం తరువాత, గుజరాత్ ప్రభుత్వం చర్యకు దిగింది. ఈ ఘటనపై విచారణను అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుభాష్ త్రివేది నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) ప్రభుత్వం అప్పగించింది. అగ్నిప్రమాదం తరువాత, రాజ్‌కోట్ పోలీసు కమిషనర్ రాజు భార్గవ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, అగ్నిప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తామని, కార్యకలాపాలను నిలిపివేయమని నగరంలోని అన్ని గేమింగ్ జోన్‌లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.రాజ్‌కోట్‌లో జరిగిన ఈ ప్రమాదంపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ విచారం వ్యక్తం చేస్తూ, మృతులకు నష్టపరిహారం ప్రకటించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 చొప్పున పరిహారం అందజేస్తామన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటన మళ్లీ జరగకుండా చూసుకోవడం చాలా ముఖ్యమన్నారు సీఎం భూపేంద్ర పటేల్.

శనివారం (మే25) సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో గేమ్ జోన్‌లో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బందికి మూడు గంటల సమయం పట్టింది. శనివారం రాత్రి 9 గంటలకు, రాజ్‌కోట్ కలెక్టర్ ప్రభావ్ జోషి మాట్లాడుతూ, అగ్నిప్రమాదం గురించి సాయంత్రం 4:30 గంటలకు మాకు సమాచారం అందిందని, వెంటనే అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజన్లు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గేమ్ జోన్ తాత్కాలిక నిర్మాణం కూలిపోయింది. రెండు గంటల క్రితమే మంటలు అదుపులోకి వచ్చాయన్నారు ప్రభావ్ జోషి. ఈ ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

# ఈసారి పోలింగ్ శాతంపై సర్వత్రా ఉత్కంఠ.. ఎవరికి లాభం..? ఎవరికి నష్టం..?



ఢిల్లీ: దేశంలో సార్వత్రిక ఎన్నికలు తుది దశకు చేరుకున్నాయి. మొత్తం 7 విడతల్లో ఎన్నికలు జరగుతుండగా, ఇప్పటికే 6 విడతలు పూర్తయ్యాయి. అయితే భారతీయ జనతా పార్టీ బలంగా ఉన్న ఉత్తరప్రదేశ్, బీహార్ లాంటి హిందీ రాష్ట్రాల్లో గతం కంటే కాస్త తక్కువ పోలింగ్ శాతం నమోదవుతుండగా, బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో గతం కంటే ఎక్కువగా పోలింగ్ శాతం రికార్డ్ అయ్యింది. దీంతో ఇది దేనికి సంకేతమనే విశ్లేషణలు మొదలయ్యాయి.: దేశంలో సార్వత్రిక ఎన్నికలు తుది దశకు చేరుకున్నాయి. మొత్తం 7 విడతల్లో ఎన్నికలు జరగుతుండగా, ఇప్పటికే 6 విడతలు పూర్తయ్యాయి. అయితే భారతీయ జనతా పార్టీ బలంగా ఉన్న ఉత్తరప్రదేశ్, బీహార్ లాంటి హిందీ రాష్ట్రాల్లో గతం కంటే కాస్త తక్కువ పోలింగ్ శాతం నమోదవుతుండగా, బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో గతం కంటే ఎక్కువగా పోలింగ్ శాతం రికార్డ్ అయ్యింది. దీంతో ఇది దేనికి సంకేతమనే విశ్లేషణలు మొదలయ్యాయి.సాధారణంగా గతం కంటే పోలింగ్ శాతం పెరిగితే అది ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనం అంటూ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తుంటారు. అయితే చరిత్రను ఓసారి పరిశీలిస్తే, పోలింగ్ శాతం పెరిగిన ప్రతిసారీ అధికార మార్పిడి జరగలేదు. తగ్గిన ప్రతిసారీ ఉన్న ప్రభుత్వం కొనసాగలేదు. కొన్ని సందర్భాల్లో పోలింగ్ శాతం తగ్గినప్పుడూ ప్రభుత్వాలు మారాయి. పెరిగినప్పుడూ మారాయి. తాజాగా బీజేపీకి ఆయువు పట్టుగా భావించే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో పోలింగ్ శాతంలో స్వల్ప తరుగుదల వెనుక కారణమేంటో ఎవరికీ అంతు చిక్కడం లేదు. సానుకూల ఓటర్లలో ఏర్పడ్డ నిర్లిప్తతే కారణమా అన్న ఆందోళన అటు అధికార పార్టీని వెంటాడుతోంది. అయితే పోలింగ్ శాతం తక్కువగా నమోదవడం వెనుక హిందీ రాష్ట్రాలను గత కొన్నాళ్లుగా వెంటాడుతున్న భానుడి భగభగలు, తీవ్రమైన వేడిగాలులు కూడా కారణమేనని కొందరు భావిస్తున్నారు.ఇక పశ్చిమ బెంగాల్ లాంటి తూర్పు రాష్ట్రాల్లో పెరిగిన పోలింగ్ శాతం వెనుక.. బంగ్లాదేశీ వలసలు, వారిని అభద్రతాభావంలో పడేసిన లాంటివి పోలింగ్ శాతం పెరగడానికి కారణాలుగా కొందరు విశ్లేషిస్తున్నారు. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న బీజేపీని ఓడించాలన్న ఉద్దేశం, ఆయా వర్గాల్లో కనిపిస్తోంది. అయితే ఇక్కడ వారి ఓటు ఏకపక్షంగా బీజేపీని జాతీయ స్థాయిలో వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌కు పడుతుందా..? లేక రాష్ట్రస్థాయిలో వ్యతిరేకిస్తున్న తృణమూల్ కాంగ్రెస్‌కు పడుతుందా అన్నదీ అంతుచిక్కడం లేదు. విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చే క్రమంలో చురుగ్గా వ్యవహరించిన మమతా బెనర్జీ.. తీరా ఎన్నికలు సమీపించే సమయానికి ప్లేటు ఫిరాయించి ఒంటరిగా పోటీ చేయడం వల్ల బీజేపీ వ్యతిరేక ఓటు అటు టీఎంసీ, ఇటు కాంగ్రెస్-కమ్యూనిస్టులతో కూడిన ఇండియా కూటమి మధ్య చీలిందని అర్థమవుతోంది. పరోక్షంగా ఇది బీజేపీకి లాభిస్తుందా లేదా అన్నదీ ఫలితాలు వెల్లడయ్యాకే తెలుస్తుంది.ఇక దేశవ్యాప్తంగా పోలింగ్ శాతం సంగతెలా ఉన్నా.. బీజేపీకి ప్రతికూల పరిస్థితులు ఉన్నాయని అనుకున్న అనేక సందర్భాల్లో ఆ పార్టీ మంచి ఫలితాలు సాధించిన సందర్భాలు ఉన్నాయి. గత ఏడాది చివర్లో జరిగిన 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హిందీ రాష్ట్రాల్లో తిరుగులేని విజయం నమోదు చేయడం ఇందుకు ఉదాహరణ. ఆ సమయంలో బీజేపీ మూడు రాష్ట్రాలు గెలుస్తుందని ఏ ఒక్కరూ ఊహించలేదు. ఇప్పుడు కూడా జాతీయ స్థాయిలో అదే తరహా వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, వాస్తవ పరిస్థితి మరోలా ఉందని కమలనాథులు చెబుతున్నారు. ఏదేమైనా.. లోలోన కమలదళాన్ని కలవరానికి గురిచేస్తున్న పోలింగ్ శాతం ఎన్నికల ఫలితాలను ఏమేరకు ప్రభావితం చేస్తుందన్నదే ఆసక్తికరమైన అంశంగా మారింది.

## తెలంగాణ ఈసెట్, పాలీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల.. ముఖ్యమైన తేదీలు ఇవే

హైదరాబాద్: తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి లేటరల్ ఎంట్రీ ద్వారా నేరుగా బీటెక్ రెండో ఏడాదిలో చేరేందుకు గానూ ఈసెట్ కౌన్సెలింగ్ తేదీలు విడుదలయ్యాయి. అలాగే పదో తరగతి పూర్తయిన విద్యార్థులు పాటీసెట్ ర్యాంకు ద్వారా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి పాలిసెట్ కౌన్సెలింగ్ తేదీలు కూడా ఖరారయ్యాయి. ఈ మేరకు ఉన్నత విద్యామండలి రెండు సెట్లకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది.

**తెలంగాణ ఈసెట్ 2024 కౌన్సెలింగ్ తేదీలు ఇవే..**

మొత్తం రెండు దశల్లో కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగుతుంది. తొలిదశ కౌన్సెలింగ్ జూన్ 8వ తేదీ నుంచి ప్రారంభం అవుతుంది. 11వ తేదీ వరకు అభ్యర్థులు స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది.

తొలి విడతలో స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు జూన్ 10వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు

జూన్ 10 నుంచి 14వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం ఉంటుంది

జూన్ 18వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు ఉంటుంది.

ఈసెట్ 2024 తుది విడత కౌన్సెలింగ్ జులై 15 నుంచి 25 వరకు జరుగుతుంది. జూలై 21వ తేదీన తుది విడత సీట్లను కేటాయిస్తారు

జూలై 21 నుంచి 23 మధ్యన విద్యార్థులు రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. జులై 24న స్పాట్ ప్రవేశాలకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తారు.

జులై 30వ తేదీ నాటికి స్పాట్ అడ్మిషన్లు పూర్తవుతాయి. తెలంగాణ పాలిసెట్ 2024 కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇదే

జూన్ 20 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది

జూన్ 22 నుంచి తొలి విడత వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు

తొలివిడత సీట్ల కేటాయింపు జూన్ 30న ఉంటుంది

పాలీసెట్ చివరి విడత కౌన్సెలింగ్ జులై 7న మొదలై 16వ తేదీతో ముగుస్తుంది.

జులై 15 నుంచి పాలిటెక్నిక్ డిప్లొమా విద్యా సంవత్సరం మొదలవుతుంది



జులై 15 నుంచి 17 వరకు విద్యార్థులకు ఓరియంటేషన్ తరగతులు జరుగుతామి

జులై పాలిటెక్నిక్ విద్యార్థులకు జులై18 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి

జులై 21 నుంచి 24 వరకు అంతర్గత స్లైడింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. ఈ విధా బ్రాంచీలు మారిన వారికీ బోధనా రుసుములు పొందేందుకు అర్హత ఉంటుంది

స్లైడింగ్ తర్వాత సీట్లు రద్దు చేసుకుంటే వాటిని స్పాట్ ప్రవేశాల్లో చేర్చరు. ఆ సీట్లను ఆ తర్వాత సంవత్సరం లేటరల్ ఎంట్రీ కోసం నిర్వహించే ఎల్‌పీసెట్‌లో ఉత్తీర్ణులైన వారికి కేటాయిస్తారు

## కూల్ వెదర్.. వీకెండ్స్.. జూ పార్క్‌ను అలాంటి స్పాట్‌ల కోసం ఎంచుకుంటున్న నగరవాసులు..



**హైదరాబాద్:** వేసవి సెలవులు ఎండింగ్‌కి వచ్చాయ్. వెదర్ కూల్‌గా ఉంటోంది. అందులోనూ వీకెండ్.. ఇంకేముందు బెస్ట్ హాలీడే స్పాట్‌గా నెహ్రూ జూలాజికల్ పార్క్ ఫస్ట్ ప్లేస్‌కి వచ్చేసింది. గత రికార్డులను బ్రేక్ చేసింది.మొన్నటివరకు భానుడి భగభగలతో బయటికి వెళ్లాలంటేనే బెంబేలెత్తిపోయిన జనం.. ఇప్పుడు వెదర్ మారిపోవడంతో బయటకొచ్చి చిల్ అవుతున్నారు. వీకెండ్‌లో బెస్ట్ హాలీడే స్పాట్‌ను ఫిక్స్ చేసుకుంటున్నారు. అందులో భాగంగానే హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్‌కు రద్దీ పెరిగింది. ఎంజాయ్ చేసేందుకు కుటుంబ సమేతంగా జూకు క్యూ కడుతున్నారు. పిల్లలతో కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడే సరదాగా గడుపుతున్నారు. మరికొందరైతే చెట్ల కిందే కార్పెట్లు వేసుకొని మధ్యాహ్నం ఓ కునుకు తీస్తున్నారు. దీంతో మునుపెన్నడూ చూడని రష్ నెహ్రూ జూపార్క్‌లో కనిపిస్తోంది. ఎంట్రీ టికెట్ కోసం క్యూ లైన్‌లో వెయిట్ చేయాల్సిన పరిస్థితొచ్చింది. వాతావరణం చల్లబడటం, పిల్లలకు వేసవి సెలవులు ముగుస్తుండటంతో నెహ్రూ జూపార్క్‌కు ఒక్కసారిగా రద్దీ పెరిగింది. సాధారణ రోజుల్లో రోజుకు 5 నుంచి 8 వేల మందికిపైగా వచ్చే జూపార్క్‌కు ఆదివారం ఒక్కరోజే 30వేల మంది రావడం సరికొత్త రికార్డ్‌ను క్రియేట్ చేస్తోంది. మరీ ముఖ్యంగా ఫ్యామిలీతో వచ్చే వారి సంఖ్యే ఎక్కువగా కనిపిస్తోంది. అలాగే విదేశీలు సంఖ్య గట్టిగానే ఉంది. అంతేకాదు ప్రీ వెడ్డింగ్ షూట్స్, బర్త్‌డే ఫోటో షూట్స్ కోసం కూడా జూ పార్క్‌నే ప్రధాన స్పాట్లుగా ఎంచుకోవడం కూడా భారీ రద్దీకి కారణంగా కనిపిస్తోంది. సందర్శకుల రద్దీ దృష్ట్యా పలు జాగ్రత్తలు తీసుకుంటోంది సిబ్బంది. సందర్శకుల తాకిడి గట్టిగా ఉండటంతో టికెట్ కౌంటర్ల సంఖ్య పెంచారు. కౌంటర్ల దగ్గర ఎండ తగలకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. మంచినీళ్లను సైతం అందిస్తున్నారు. మొత్తంగా.. ఇలాంటి రద్దీని మునుపెన్నడూ చూడలేదంటున్నారు జూ పార్క్ సిబ్బంది. ఈ వారం రోజుల్లో సందర్శకుల తాకిడి మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

## దేశవ్యాప్తంగా ముగిసిన 6వ దశ పోలింగ్.. ఏడో దశపై నేతల ప్రత్యేక దృష్టి..



**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో ఆరో దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు 58 శాతం పోలింగ్ నమోదయినట్లు తెలిపారు ఎన్నికల అధికారులు. దేశవ్యాప్తంగా ఈ దశలో 58 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. దేశరాజధాని ఢిల్లీలో సాయంత్రం 5 గంటల వరకు 54 శాతం పోలింగ్ నమోదయ్యింది. 2019 ఎన్నికల్లో ఢిల్లీలో 60 శాతానికిపైగా పోలింగ్ నమోదు కాగా ఈసారి తగ్గే అవకాశం కన్పిస్తోంది. ఢిల్లీలో ఎండ తీవ్రత కారణంగా ఓటింగ్ శాతం తగ్గినట్టు అధికారులు చెబుతున్నారు. బెంగాల్‌లో మాత్రం ఈసారి కూడా పెద్ద ఎత్తున పోలింగ్ శాతం నమోదయ్యింది. సాయంత్రం 5 గంటల వరకు 78 శాతం పోలింగ్ నమోదయ్యిందని తెలిపారు ఎన్నికల అధికారులు. అయితే పోలింగ్ సందర్భంగా పలు చోట్లు టీఎంసీ, బీజేపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదంతోపాటు ఘర్షణ వాతావరణం చెలరేగింది. వీటిని పోలీసులు సర్దుమణిగించే ప్రయత్నం చేశారు. ఎక్కడా హింసాత్మక ఘటనలు చోటు చేసుకోలేదు. అలాగే ఉత్తరప్రదేశ్‌లో సాయంత్రం 5 గంటల వరకు కేవలం 52 శాతం పోలింగ్ నమోదు కావడం ఈసీ అధికారులను నిరాశపర్చింది.ఇక ఈరోజు జరిగిన పోలింగ్‌తో మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 486 స్థానాల్లో ఎన్నికలు పూర్తవుతాయి. హర్యానా, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్‌లలో కూడా నేటితో పోలింగ్ పూర్తవుతుంది. ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీహార్, బెంగాల్‌లో ఎనిమిది పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. అలాగే ఢిల్లీలో ఏడు, హర్యానాలో 10, జారండ్‌లో నాలుగు, ఉత్తరప్రదేశ్‌లో 14 స్థానాల్లో పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటకు ముగిసింది. జమ్మూ %-% కాశ్మీర్‌లోని చివరి పార్లమెంట్ స్థానంతోపాటు అనంత్‌నాగ్-రాజౌరిలో పోలింగ్‌ను మూడో దశ నుంచి ఆరో దశకు మార్చడంతో ఇక్కడ కూడా సజావుగా పోలింగ్ నడిచింది.ఇప్పటి వరకు 6 దశల పోలింగ్ కు సంబంధించి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఇక మొత్తం ఏడు దశల్లో దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మే 25న ఆరవ దశ పోలింగ్ పూర్తి అయింది. చివరి దశ పోలింగ్ కోసం రేపటి నుంచి అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలతో పాటు పలు రాష్ట్రాల ముఖ్య నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. ఏడవ దశ పోలింగ్ ప్రక్రియ జూన్ 1న జరగనుంది. మొత్తం దేశంలో 543 పార్లమెంట్ స్థానాలకు గానూ నేటికి 486 స్థానాల్లో పోలింగ్ పూర్తైంది. మిగిలిన 57 స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనుంది. ఏడోదశ పోలింగ్ అనంతరం జూన్ 4న ఫలితాలు విడుదల అవుతాయి.

## పెరగనున్న టోల్ ఛార్జీలు.. వాహనదారుల జేబుకు చిల్లు

**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై మళ్లీ టోల్ ఛార్జీలు పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి పెరిగే టోల్ ఛార్జీలు పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాయిదా పడ్డాయి. పెరిగిన టోల్ ఛార్జీలు జూన్ ఒకటో తేదీ అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. హైదరాబాద్ %-% విజయవాడ జాతీయ రహదారి విషయంలో బిఓటి పద్ధతిలో విస్తరణ పనులకు అయిన వ్యయాన్ని రాబట్టుకునేందుకు జిఎంఆర్ సంస్థ సిద్ధమైంది.దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై మళ్లీ టోల్ ఛార్జీలు పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి పెరిగే టోల్ ఛార్జీలు పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాయిదా పడ్డాయి. పెరిగిన టోల్ ఛార్జీలు జూన్ ఒకటో తేదీ అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. హైదరాబాద్ %-% విజయవాడ జాతీయ రహదారి విషయంలో బిఓటి పద్ధతిలో విస్తరణ పనులకు అయిన వ్యయాన్ని రాబట్టుకునేందుకు జిఎంఆర్ సంస్థ సిద్ధమైంది. జాతీయ రహదారిపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలోని కృష్ణా జిల్లా చిల్లకల్లు వద్ద ఒకొక్కటి చొప్పున మూడు టోల్‌ప్లాజాలను జీఎమ్మార్ సంస్థ ఏర్పాటు చేసింది. వీటి ద్వారా 2012 నుంచి టోల్‌ఫీజు వసూళ్లను కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది. నేషనల్ హైవే అథారిటీ నిబంధనల మేరకు ప్రతిఏటా ఏప్రిల్ ఒకటో తేదీన టోల్‌ఫీజు ధరలను పెంచుకునే వెసులుబాటు జీఎమ్మార్ సంస్థకు ఎన్‌హెచ్‌ఏఐ కల్పించింది. అయితే ఈసారి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టోల్ చార్జీల పెంపును ఎన్నికల సంఘం వాయిదా వేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో ఎన్నికలు జరుగుతుండగా.. చివరి విడత జూన్ 1న ముగియనుంది. ఆ రోజు అర్ధరాత్రి నుంచి పెరిగిన టోల్ ధరలు అమల్లోకి వస్తాయి. యాదాద్రి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద పెరిగిన టోల్ చార్జీలను పరిశీలిస్తే%ా% కార్లు, జీపులు, వ్యాన్‌లకు రెండు వైపుల ప్రయాణానికి 5 రూపాయిలు, చిన్న లారీ 10 టైర్స్ వాహనంపై 10 రూపాయలు పెరిగాయి. వాణిజ్య వాహనాలతో పాటు భారీ గూడ్స్ లారీలకు 15 రూపాయలు పెరిగింది. మొత్తం ఐదు శాతం మేర టోల్ ఛార్జీలు పెంచినట్టు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు తెలిపారు.